

# అత్యుత్తమ కెప్టెన్‌గా రోహిత్ శర్మ..!

భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరు. హిట్‌మ్యాన్ నాయకత్వంలో టీమిండియా అద్భుత ప్రదర్శన చేస్తున్నది. ఎనిమిది నెలల్లోనే టీమిండియా రెండో ఐసీసీ టైటిల్‌ను నెగ్గింది. రోహిత్ నాయకత్వంలో భారత జట్టు గతేడాది టీ20 ప్రపంచకప్‌ను గెలిచింది. తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. టోర్నీలో ఐదు వరుస విజయాలతో ట్రోఫీని గెలుచుకుంది. ఈ ట్రోఫీని గెలువడంతో రోహిత్.. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ స్పెషల్ క్లబ్‌లో చేరాడు. భారత్‌కు ఒకటి కంటే ఎక్కువ ఐసీసీ ట్రోఫీలు అందించిన రెండో కెప్టెన్‌గా ఘనత సాధించాడు. ధోనీ కెప్టెన్సీలో టీమిండియా మూడు ఐసీసీ టైటిల్స్‌ను గెలిచింది. సౌరవ్ గంగూలీ, కపిల్ దేవ్ నాయకత్వంలో భారత జట్టు ఒక్కో ఐసీసీ టైటిల్‌ను గెలుచుకుంది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని అందుకున్న మూడో భారత కెప్టెన్ రోహిత్ శర్మ కావడం విశేషం.

మంగళవారం
హైదరాబాద్
11.03.2025

సంపుటి : 15 సంచిక: 182
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV

# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక




# తడి ఆరింది.. మడి ఎండింది

- రాష్ట్రవ్యాప్తంగా ఎండుతున్న పంటలు
- జిల్లాల్లో అడుగంటిన భూగర్భజలాలు
- వట్టిపోతున్న బావులు.. బోరుబావులు
- పంటలకు చేరని ప్రాజెక్టుల నీళ్లు
- లక్షల పెట్టుబడి పెట్టి.. నిండా మునిగిన రైతులు
- పంట ఎండిపోవడం చూసి ఉండలేక బోర్లు వేస్తూ నష్టపోతున్న రైతులు
- మునుపెన్నడూ లేనంతంగా మార్చిలోనే కరవు పరిస్థితులు
- పరామర్శించిన ఎమ్మెల్యే లేడు.. పట్టించుకున్న మంత్రి లేడు
- సాగు చేసిన 45 లక్షల ఎకరాల వరిలో 25 శాతం ఎండినట్లు అంచనా

**లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి నాట్లు వేసి పెంచి పెద్ద చేసిన వరి పంట.. కోత కొచ్చే సమయంలో నీళ్లు లేక ఎండి పశువులకు మేత అవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వందల ఎకరాల్లో వరి పంట తడి ఆరి ఎండిపోతున్నది. భూగర్భ జలాలు అత్యంత వేగంగా పడిపోతూ ఆందోళన కలిగిస్తున్నాయి. బావులు, బోరుబావులు వట్టిపోతున్నాయి. ప్రాజెక్టులో ఉన్న నీళ్లు పంటలకు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఆయా జిల్లాల్లో రిజర్వాయర్లు ఉన్నా.. కాలువ చివరి భూములకు సాగు నీరందకపోవడంతో పంట పొలాలు ఎండి పోతున్నాయి. పొలం ఎండిపోయి కన్నీరు పెడుతున్న రైతులను ఓదార్చే, భరోసా ఇచ్చే నాథుడే లేకుండా పోయారు.**

**చట్టం , హైదరాబాద్ బ్యూరో:** యాసంగి సీజన్ అన్నదాతలను కన్నీరు పెట్టిస్తోంది. అడుగంటిన భూగర్భ జలాలతో పొలాలు పారడం లేదు. వ్యవసాయబావులు, బోరుబావులు ఎత్తిపోవడంతో పంటపొలాలు ఎండిపోతున్నాయి. సాధారణ వర్షాల కంటే ఎక్కువే కురవడంతో చెరువులు, కుంటల్లో నీళ్లు ఉన్నాయన్న ఆశతో రైతులు యాసంగిలో వరిపంటను ఎక్కువగా సాగు చేశారు. అయితే పంట పొట్టకొచ్చేదశలో నీరందక పూర్తిగా ఎండిపోతుండడంతో కర్షకులు కన్నీరుపెట్టుకుంటున్నారు. యాసంగిలో 45 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా నీటి ఎద్దడితో 10 లక్షల ఎకరాల వరకు ఎండిపోవచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. భూగర్భ జలాలు ఫిబ్రవరితో పోలిస్తే కనీసం 2 మీటర్ల వరకు అడుగంటినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. దీంతో ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు రైతులు మళ్లీ లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ బోర్లు వేస్తున్నారు.

**సిరిసిల్ల జిల్లాలో..**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఇక్కడ గతేడాది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గోదావరి జలాలను ఎత్తిపోశారు. ఈ ఏడాది ఎత్తిపోతల ఊసే లేకపోవడంతో జిల్లాకు గోదావరి జలాలు కరువయ్యాయి. బోయినపల్లి మండలం మధ్య మానేరు జలాశయంలో 16.19 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇల్లంతకుంట మండలం అనంతగిరి అన్నపూర్ణ ప్రాజెక్టులో పెద్దగా నీరు నిల్వ లేదు. గంభీరావుపేట ఎగువమానేరులోకి గోదావరి జలాలు పూర్తిస్థాయిలో రాలేదు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి మూల వాగులోనూ నీటి మట్టం తగ్గింది. మల్కపేట రిజర్వాయర్‌లో ఒక్క టీఎంసీ నీరు ఉంది. జిల్లాలో బావులు, బోర్ల ద్వారా నీటి వినియోగం పెరిగి భూగర్భ జలాలు పడిపోయాయి. మండుతున్న ఎండలకు బోర్లు ఎత్తిపోతున్నాయి. పంటలను కాపాడుకునేందుకు రైతులు మళ్లీ బోర్లు వేస్తూ భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు.

**రంగారెడ్డి జిల్లాలో..**

రంగారెడ్డి జిల్లాలో పారే నదులు, కాల్వలు, రిజర్వాయర్లు లేకపోవడంతో రైతులు భూగర్భ జలాలపైనే ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తారు. ఈ భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రైతు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం వచ్చింది. గత పదేండ్లుగా రంగారెడ్డి-పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు అందిస్తామని రాజకీయ నాయకులు, అధికార పార్టీల నేతలు ప్రజలకు ముచ్చట్లు చెప్పారు. కానీ నీళ్లు ఇచ్చిన పరిస్థితి లేదని రైతులు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో..**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగానికి అష్టకష్టాలు మొదలయ్యాయి. యాసంగిలో నీటి సరఫరాపై ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో హనుమకొండ, జనగామ జిల్లాల్లోని దేవాదుల ఆయకట్టు రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నారు. దేవాదుల పైపులైన్ నిర్వహణ సంస్థకు చెల్లించాల్సిన బిల్లులను ప్రభుత్వం చెల్లింకపోవడంతో ఆ సంస్థ తమ ఉద్యోగులకు, సిబ్బందికి వేతనాలు ఇవ్వలేదు. దీంతో వారంతా విధులకు గైర్హాజరయ్యారు. ఇలా వారంపాటు నీటి పంపింగ్ జరగలేదు. ఇదే దేవాదుల ఆయకట్టు రైతులకు శాపంగా మారింది. వారంపాటు పంపింగ్ నిలిచిపోవడంతో రిజర్వాయర్లలో పంపింగ్‌కు అనుగుణంగా నీరు నిల్వ ఉండటంలేదు. మొదట వారం రోజులు రిజర్వాయర్లను నింపి తర్వాత పంపింగ్ చేయాల్సి వస్తున్నది. ఈ కారణంగా ఆయకట్టు పొలాలకు అంతంతమాత్రంగానే సాగునీరు అందుతున్నది. ప్రభుత్వ నిర్లక్ష్యంతో జనగామ జిల్లాలోని పంటలకు దేవాదుల ప్రాజెక్టు నీరు అందడమే లేదు. ఫలితంగా దేవరుప్పుల, బచ్చన్నపేట, పాలకుర్తి మండలాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉన్నది.

**నల్గొండ జిల్లాలో..**

నల్లగొండ నియోజకవర్గంలో యాసంగిలో సాగు చేసిన వరి పొలాలు పొట్ట దశలో నిలువునా ఎండిపోతుండడంతో అన్నదాతలు కంటతడి పెడుతున్నారు. ఏఎమ్మార్పీ కింద ఉన్న డీ40 ఎల్ 11 ద్వారా చుక్క నీరు రాకపోవడం, భూగర్భ జలాలు అడుగంటడంతో మామిడాలలో మెజార్టీ పొలాలు ఎండుతున్నాయి. దాంతో వేలకు వేలు పెట్టుబడి పెట్టి నాట్లు వేసిన అన్నదాతలు బోరుమంటున్నారు. ఏటా వేల ఎకరాల్లో వరి, నిమ్మ, బత్తాయి ఇతర పంటలు పండించే అప్పాజీపేటలో ఈ యాసంగిలో సాగు ప్రశ్నార్థకంగా మారింది. పొట్ట దశలో ఎండుతున్న పొలాలకు చివరి ప్రయత్నంగా ట్యాంకర్లతో నీళ్లు పెడుతున్న పరిస్థితి నెలకొంది.

# థాయ్ లాండ్ లో బంధీగా మన యువత

- విదేశాల్లో ఉద్యోగాల పేరుతో ఎర
- సైబర్ ఫ్రాడ్ కేఫ్ లలో చిక్కుకున్న యూత్
- కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం
- వివిధ రాష్ట్రాలకు చెందిన 540 మందికి విముక్తి
- ప్రత్యేక విమానంలో భారత్ కు రాక
- ఏపీ, తెలంగాణకు చెందిన పలువురికి సైతం విముక్తి

**చట్టం , హైదరాబాద్:** ఉద్యోగాల కోసమని వెళ్లి థాయ్‌లాండ్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్ లో బందీలుగా మారి బలవంతంగా సైబర్ వెట్టిచాకిరికి గురవుతున్న వందలాది మంది భారతీయ యువతకు విముక్తి లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జోక్యంతో వీరందరినీ స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. మొత్తం 540 మంది బందీలను గుర్తించగా వీరిలో తెలంగాణ, ఏపీకి చెందిన 42 మందిని గుర్తించారు.



**రెండు విమానాల్లో..**

వీరందరినీ 270 మంది చొప్పున రెండు విమానాల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. తొలుత వీరిని థాయ్‌లాండ్‌లోని మై సోట్ పట్టణానికి తరలించిన అక్కడి అధికారులు అక్కడి విమానాశ్రయం నుంచి ఢిల్లీకి తరలిస్తున్నారు. సోమవారం 270 మందితో కూడిన తొలి విమానం థాయ్‌లాండ్‌లోని మై సోట్ నుంచి ఢిల్లీకి బయల్దేరింది. మంగళవారం మరో 270 మందితో రెండో విమానం ఇండియాకు రానుంది. ప్రస్తుతం వీరంతా మయన్మార్‌లోని మేవాడీ జిల్లాలో ఆర్మీ పరిరక్షణలో ఉన్నారు. వీరందరినీ మంగళవారం ఉదయం మయన్మార్ ఆర్మీ ట్రక్కుల్లో తొలుత థాయ్‌లాండ్‌లోని మైసోట్‌కు, అక్కడ ప్రత్యేక ఆర్మీ విమానంలో ఇండియాకు తీసుకురానున్నారు.

**విదేశాంగశాఖకు స్వయంగా లేఖ రాసిన సంజయ్**

వాస్తవానికి వీరంతా విదేశాల్లో ఉద్యోగాలు చేసేందుకు వెళ్లి అక్కడ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నారు. థాయ్‌లాండ్ కేంద్రంగా వీరందరికీ ఉద్యోగాలిప్పిస్తామని స్థానిక ఏజెంట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు ఆయా యువతకు ఆశ చూపారు. వారికి ఉద్యోగాలు ఖరారయ్యాయని నమ్మబలికిన ఏజెంట్లు థాయ్‌లాండ్‌తోపాటు పొరుగున్న కంబోడియా, లావోస్, మయన్మార్‌లలో పలు సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో వీరిని విక్రయించారు. అక్కడికి వెళ్లాక వారితో బలవంతంగా ఆన్‌లైన్ నేరాలు చేయిస్తున్నారు. ఒకవేళ సైబర్ నేరాలు చేయకపోతే యువతీ, యువకులకు కరెంటు షాకులిచ్చి హింసిస్తారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రంగపేట గ్రామానికి చెందిన మధుకర్‌రెడ్డి అనే యువకుడు ఇలాగే కొలువు కోసం వెళ్లి బందీగా మారిన విషయం మీడియాలో వచ్చింది. వెంటనే స్పందించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వారిని రప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. భారత విదేశాంగశాఖకు స్వయంగా లేఖ రాశారు. మయన్మార్, థాయ్‌లాండ్ దౌత్యకార్యాలయాలను అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో మయన్మార్ ప్రభుత్వం తన ఆర్మీని పంపి సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లలో బంధీలుగా ఉన్న భారతీయులను రక్షించింది. అనంతరం బండి సంజయ్ చొరవతో కేంద్రం వారందరినీ స్వదేశానికి రప్పిస్తుండటం గమనార్హం.

# 99 సార్లు ఢిల్లీ పోతం తప్పేంటి?

- రాష్ట్రానికి నిధుల విషయంలో అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేస్తా
- రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోంది
- రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై కిషన్‌రెడ్డి చర్చకు రావాలి
- అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే సన్మానం చేస్తం
- కేటీఆర్, కిషన్‌రెడ్డి కలిసి తిరుగుతున్నారు
- సీఎల్పీలో సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్

**చట్టం , హైదరాబాద్:** ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో ఢిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. "మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం.



**సీఎం స్థాయి సరిపోదా..**

మాజీ సీఎం కేసీఆర్‌ను విమర్శించేందుకు సీఎం స్థాయి సరిపోదా? పీసీసీ అధ్యక్షుడిగా కేసీఆర్‌ను గద్దెదింపి అధికారంలోకి వచ్చాం. బీఆర్ ఎస్ హయాంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే.. ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు. మందకృష్ణ మాదిగ అంటే నాకు గౌరవం ఉంది. పోటీ పరీక్షల ఫలితాలకు.. రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదు. మందకృష్ణ బీజేపీ నేతలా మాట్లాడితే ఎలా? గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గకరణ అంశం వర్తించదు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో నాకు తెలియదు. కేటీఆర్, కిషన్‌రెడ్డి కలిసి తిరుగుతున్నారని నేను చెబుతున్నా" అని సీఎం పేర్కొన్నారు.

# ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు



- బీఆర్ఎస్ నేత హరీశ్ రావు
- కేసీఆర్ పాలనలో మండుటెండలో చెరువులు అలుగులు పారినట్లు వెల్లడి

**చట్టం , జనగామ:** ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎండల వల్ల పంటలు ఎండిపోతుంటే కేసీఆర్, హరీశ్‌రావు సంతోషపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎండలు కొట్టాయని.. కానీ ఆనాడు పంటలు ఎందుకు ఎండలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ రోజే ఎందుకు ఎండిపోతున్నాయని నిలదీశారు. కేసీఆర్ పాలనలో మండుటెండల్లో కూడా వాగులు, వంకలు, చెరువుల్లో నీళ్లు ఉండేవని.. ఒక్క ఎకరం కూడా ఎండకుండా పండిందని గుర్తుచేశారు. పాలన చేతగాక ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని విమర్శించారు.

# రేవంత్ రెడ్డి వెనుక నలుగురు బ్రోకర్లు

- వేలకోట్ల స్కామ్ కోసం రేవంత్ వాళ్లతో తిరుగుతున్నారు
- కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారు
- అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్



**చట్టం , హైదరాబాద్:** తెలంగాణలో బ్రోకర్ల ప్రభుత్వం నడుస్తోంది. రేవంత్ రెడ్డి వెనుకాల నలుగురు బ్రోకర్లు ఉన్నారు. రూ.వందల వేల కోట్ల కుంభకోణానికి రేవంత్ రెడ్డి నలుగురు బ్రోకర్లతో తిరుగుతున్నారు' అంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. 'ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ తీసుకొని రావడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. టీడీఆర్ ఎక్కడెక్కడ ఉన్నయో ఆయన చుట్టూ ఉన్న నలుగురు బ్రోకర్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు' అని తీవ్ర ఆరోపణలు చేశారు. 'రూ.వందల వేల కోట్ల కుంభకోణానికి నలుగురు బ్రోకర్లతో తిరుగుతున్న రేవంత్ రెడ్డి శ్వేత పత్రం విడుదల చేయాలి' అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా దాసోజు శ్రవణ్‌కుమార్‌కు మద్దతుగా అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'మేము విచ్చలవిడిగా భవన అనుమతులు ఇవ్వలేదు. అది ఇచ్చింది, ఎఫ్ఎస్ఐ తీసుకొచ్చింది వైఎస్సార్' అని వివరించారు. 'రాష్ట్ర రెవెన్యూ పెంచే ప్రయత్నం చేయరు. డబ్బులు ఎలా కాపాడుకోవాలో రేవంత్ రెడ్డికి తెలిసినంత దేశంలో ఏ ముఖ్యమంత్రి కి తెలియదు' అని మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇసుక దందా భారీగా జరుగుతోందని.. టీడీఆర్ విషయంలో మాసివ్ లూట్ జరుగుతోందని ఆరోపణలు చేశారు. 'ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. ఇందిరమ్మ గ్యారంటీ, కార్డులు, జారీ చేశారు. ఒక్క హామీకి దిక్కులేదు' అని విమర్శించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. 'గవర్నర్ ప్రసంగానికి హాజరవుతారు. తర్వాత కొన్ని కార్యక్రమాలకు కూడా కేసీఆర్ వస్తారు. కేసీఆర్ స్థాయి వేరు. వీళ్లు మాట్లాడే పిచ్చి మాటలు.. పనికిమాలిన మాటలు.. కారు కూతలు వినకూడదు అనేది ఆయన ఆలోచన. ఈ పిచ్చి మాటలు, పనికిమాలిన మాటలు వినడానికి ఒక కొడుకుగా.. ఒక పార్టీ ఎమ్మెల్యే కేసీఆర్ రావొద్దు అనేది నా అభిప్రాయం' అని కేటీఆర్ వివరించారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్ పార్టీలో ఎవరూ సరిపోరని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.

# పసుపుకు మద్దతు ధర ఏది?

- దళారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలి
- నిజామాబాద్ లో పసుపు రైతుల ధర్నా



**చట్టం , నిజామాబాద్:** పసుపు పంటకు కనీస మద్దతు ధర చెల్లించాలని, దళారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిజామాబాద్ ప్రధాన బస్టాండ్ వద్ద పసుపు రైతులు మెరుపు ధర్నా చేపట్టారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేంతవరకు ధర్నాను విరమించబోమని మొండికేశారు. నిజామాబాద్ మార్కెట్ యార్డ్ మొత్తం దళారులు, వ్యాపారుల చేతిలో ఉందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి ధరలు నిర్ణయిస్తున్నారని, మార్కెట్లో వచ్చిన పసుపునకు నాణ్యత లేదని వంక చూపుతూ రైతును నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డుకు పసుపు తీసుకొచ్చి వారం రోజులు గడుస్తున్నా కూడా పసుపు కొనడం లేదని ఆరోపించారు. దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన రేటుకు పసుపు విక్రయించి కన్నీటితో తిరిగి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి

- పెండింగ్‌లో పెడితే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** సోమవారం కలెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 99 పిర్యాదులు సమర్పించారని వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్, భూ సర్వే, గ్రామ పంచాయతి, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్ అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** విద్యకు నోచుకోక వివక్షకు గురవుతున్న సమాజంలో దేశంలో నే మొట్టమొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మహిళల కు విద్యను అందజేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్వర్గీయ సావిత్రిబాయి పూలే అని రాష్ట్ర బిసి కమీషన్ మాజీ సభ్యు లు ఎన్.శుభప్రద్ పటేల్ అన్నారు. సోమవారం నాడు వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం (VDDF) ఆధ్వర్యంలో వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పూలే దంపతులు సమాజంలో అంటరానితనం అస్పృశ్యత, సతీసహగమనం లాంటి సామాజిక రుగ్మతలను రూపు మాపడానికి కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫోరం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లాడు తూ నేడు మహిళలకు ఆకాశంలో సగం,అవకాశాలలో సగం అని అడిగే చైతన్యం వచ్చిందంటే ఆనాడు సావిత్రి బాయి పూలే చేసిన వీరోచిత పోరాటం, కృషి ఫలితమే అన్నారు. పూలే దంపతులు బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరవ లేనివని పేర్కొన్నారు. వారిని సమాజం మొత్తం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో పూలే దంపతుల విగ్రహాలను పెట్టాలని వారి జన్మ దినం, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు కే.మారుతి, ఎన్.దేవదాస్, మానిక్ రెడ్డి, ఎమ్.దేవదాస్, తిరుపతి రెడ్డి, దత్తు సుజిథ్ మఠంల సురేష్, సిద్ధికి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఫోరం ప్రతినిధులు నివాళులు అర్పించారు.

# సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శం




**చట్టం, కొత్తగూడ:** అట్టడుగు వర్గాలు, మహిళల చదువు ,సంపద, వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను దిక్కరించి భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య పేర్కొన్నారు.. సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఎంపీపీ ఎస్ ఓటాయి పాఠశాలలో జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులైన మల్లెల సాంబయ్య మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన వ్యక్తి ,ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు. కుల వ్యవస్థకు పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ బాధ్యతగా స్వీకరించిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే. నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టిన తొలితరం మహిళా ఉద్యమకారిణి జీవితం మనందరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, నరసింహారావు, నారాయణ పాల్గొన్నారు

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం మద్నూర్:** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణం కోసం 200 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో కాంగ్రెస్ నాయకులు జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతారావుకు పాలభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే కృషితోనే పాఠశాల మంజూరై, నిధులు మంజూరు అయ్యాయని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధరాస్ సాయిలు, హన్మండ్ల స్వామి, యూత్ అధ్యక్షులు తైదల్వార్ రవి, ప్రజ్ఞ కుమార్, కొండ గంగాధర్, బండి వార్ దత్తు, చిన్న సెట్, హనుమంత్ యాదవ్, కుషాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముభారక్ లబ్ధిదారులకు సుమారు 280 చెక్కులను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పెళ్ళైన ఆడబిడ్డలకు 1లక్ష రూ.లతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన 420 హామీలను తుంగలో తొక్కారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకల్యాణి, మండల అధికారులు, జిల్లా బీజేపీ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు మొండి చెయ్యి చూపుతున్న రేవంత్ రెడ్డి!



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తరాలు మారిన ముదిరాజుల తల రాతలు మారడం లేదని అనేక ప్రభుత్వాలు అయినా ఏ ఒక్క ప్రభుత్వం కూడా ముదిరాజులకు లాభం చేయలేదని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం చిన్నకోడూరులో ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ ముదిరాజుల పట్ల రేవంత్ రెడ్డి సవతి తల్లి ప్రేమ చూపి ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏలోకి మారుస్తానని పీసీసీ అధ్యక్షునిగా మేనిఫెస్టోలో మా అంశాన్ని పొందుపరిచి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ముదిరాజులను రేవంత్ రెడ్డి పూర్తిగా విస్మరించాడని ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమే కాకుండా రాజకీయ పదవులలో కూడా ముదిరాజులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని నాలుగు ఎమ్మెల్సీ స్థానాలలో ఒక్కటి కూడా ముదిరాజులకు కేటాయించకపోవడం బాధాకరమని ముదిరాజులను ఓటు బ్యాంకుగా వాడుకొని నిర్ధాక్షణంగా రేవంత్ రెడ్డి ముంచుతున్నాడని కనీసం చెరువులలో చేప పిల్లలు కూడా పోయలేదని నమ్మి నాన్న పోస్తే పుచ్చి బుర్రలైనట్టు వ్యవహారం ఉందా అని ఆయన అన్నారు. ఇప్పటికైనా ముదిరాలను బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చకుంటే రాజకీయ పదవులలో స్థానం కల్పించకుంటే రేవంత్ రెడ్డి మీద యుద్ధం ప్రకటిస్తామని ఆయన అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి





- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**చట్టం, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మ చారి, లతొ కలసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. డోర్నకల్ మండలం, బూర్గపహాడ్ గ్రామానికీ చెందిన అప్పారావు గ్రామంలో ఉన్న రావి చెట్టు వ్రేళ్ళ వలన తమ ఇల్లు పగుళ్లు వస్తున్నాయని వెంటనే పరిష్కరించాలని దరఖాస్తు చేశారు. మహబూబాబాద్ మండలం బేతోలు కూ చెందిన భూక్యా బుజ్జి, భూమి సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు చేశారు, కురవి మండలం కందికొండ గ్రామానికీ చెందిన చిలుకపెల్లి ముత్తిలింగం, స్వాతంత్ర సమర యోధులకు ఇళ్ల స్థలాలు వ్యవసాయ భూమి ఇవ్వాలని దరఖాస్తు చేశారు. వ్యవసాయ శాఖ 3, డిపిఓ 3, డి ఆర్ డి ఓ 4, ఎస్టీ వెల్ఫేర్ 3, ఎంపీడీవో బయ్యారం 5, డోర్నకల్ 3, మహబూబాబాద్ 3, తహసిల్దార్ కేసముద్రం 4, మహబూబాబాద్ 3, తదితర విభాగాలకు చెందిన (84) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు... ఈ ప్రజావాణి కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఈఓ ఏ. రవిందర్ రెడ్డి, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, డిడి సురేష్ గ్రౌండ్ వాటర్, డి పి ఓ హరి ప్రసాద్, డి ఎం కృష్ణవేణి, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో మహిళలు క్రీడల్లో రాణించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల ప్రతినిధి :** మహిళలు క్రీడా పోటీలలో పాల్గొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం కొండాపూర్ సమీపంలోని నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రిడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రీడా పోటీల కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి మహిళ తన సామర్థ్యాన్ని ప్రదర్శించి విజయాలను సాధించాలన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో మాహిళలు సమాన హక్కులు పొందాలని, క్రీడల్లోనూ వారిది విశేషమైన స్థానం అని అన్నారు. ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు క్రీడలు ఎంతో మేలు చేస్తాయని, మహిళా శక్తిని అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్ మహిళలతో కలిసి చెస్, క్యారం, టెన్నిస్ ఆటలను ఆడారు. వివిధ క్రీడా విభాగాల్లో అధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమణ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళలు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ జిన్నారం ప్రసాద్ గౌడ్ సేవలు వెలకట్టలేనివి

- రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి, శివకుమార్ గౌడ్




**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మాజీ సర్పంచ్ గూడూరు గ్రామానికి చెందిన స్వర్గీయ ప్రసాద్ గౌడ్, 20వ వర్ధంతి వేడుకలు సోమవారం నాడు శివ్వంపేట, గూడూరు గ్రామాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు..ప్రసాద్ గౌడ్, వర్ధంతి వేడుక సందర్భంగా వారి అన్నగారైన ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి శివ కుమార్ గౌడ్, ఆధ్వర్యంలో గూడూరు, పాంబండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జి.శివ కుమార్ గౌడ్, మాట్లాడుతూ శివ్వంపేట మండల కేంద్రం తో పాటు చుట్టుపక్కల గల గిరిజన తండాల అభివృద్ధికి స్వర్గీయ ప్రసాద్ గౌడ్ చేసిన కృషిని ఆయన ప్రశంసిస్తూ గుర్తు చేశారు.ఈ ప్రాంతంలోని ప్రజానీకానికి స్వర్గీయ ప్రసాద్ ఆశాజ్యోతి గా నిలిచారని శివకుమార్ గౌడ్, అభివర్ణించారు. శివ్వంపేట లో పోలీస్ స్టేషన్ భవనం, గ్రామపంచాయతీ భవనం, టెలిఫోన్ ఎక్స్చేంజ్ భవనం, నిర్మాణాలు ప్రసాద్ గౌడ్, హయాంలోనే జరిగాయని అన్నారు. గిరిజన తండాల్లో నీటి సమస్య పరిష్కారానికి ప్రసాద్ గౌడ్, ప్రత్యేకంగా కృషి చేశారని ఆయన అన్నారు. ఈరోజు ప్రసాద్ గౌడ్ ప్రజల్లో ఉంటే జిల్లాలోనే ఉన్నత రాజకీయ పదవుల్లో ఉండేవారని శివకుమార్ గౌడ్, మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,యువ న్యాయవాదులు వజ్జ హనుమంతు, వజ్జ సాయికిరణ్, ప్రముఖ వ్యాపారవేత్తలు రాజ్యం బిక్షపతి యాదవ్, నోముల హనుమంతు గుప్త, వంజరి కొండల్, బాసంపల్లి పోచా గౌడ్,కే సత్యనారాయణ గౌడ్, కె.అర్జున్, బల్కంపేట భాస్కర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా





**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా అంబర్ కిషోర్ ఝా బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా పోలీస్ కమీషనరేట్ చేరుకొని సాయుధ పోలీసుల వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ని మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పని చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము. నూతన టెక్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తాము. ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతాం. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల ప్రజల సహకారంతో ముందుకెళ్తాము. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ , చట్ట పరిది లో కామన్ మ్యాన్ కు న్యాయం జరిగేలా చూస్తామని , ఏవైన ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటులో వున్న డీసీపీలతో పాటు తనను కూడా నేరుగా కలువ వచ్చని వారికీ అండగా పనిచేస్తాం అన్నారు. 2009ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా 2011 లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎ.ఎస్పీగాను 2012 వరంగల్ ఓ.ఎస్ డి గా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తోలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. అనంతరం వరంగల్ సీపీగా పనిచేశారు. ప్రస్తుతం రామగుండం పోలీస్ కమీషనర్ గా నియమించబడ్డారు.నూతన సిపిని మర్యాదపూర్వకంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ పి . కరుణకార్ , పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఏ ఆర్ ఏసీపీ లు, ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది ఉన్నారు.

# త్రాగునీటి కోసం అమృత పథకానికి శంకుస్థాపన



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం ద్వారా రూ. 62.5 కోట్ల రూపాయల నిధులతో త్రాగునీటి పథకానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ఈ పథకం కింద అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గత పాలకులు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని ఎన్నికలు వచ్చినప్పుడల్లా భూటకపు హామీలు ఇచ్చి ఓట్లు దన్నుకున్నారని, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తనని ఆశీర్వదించిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ద్వారా పట్టణంలో ఎస్టిపి ప్లాంట్ల ఏర్పాటుకు 42 కోట్ల రూపాయలు మంజూరుకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, మెడిసెమ్మ రాజు, ఆకుల కార్తీక్, సుంకరి సాయి, సాధం అరవింద్, నవీన్, నరేందర్, శంకర్ పతి, సూరి తో పాటు తదితరులు పాల్గొన్నారు

# సామాన్య ప్రజలు కు పోలీసులు అండగా ఉండాలి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** పోలీస్ వ్యవస్థను ప్రజలు గౌరవించేలా సేవలు అందించేందుకు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22 మంది ఫిర్యాదుదారుల పిటిషన్ లను స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండాలని, వారితో స్నేహభావంతో మెలుగుతూ వారి పిర్యాదులను స్వీకరించి సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పి ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, సంఘవ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పోలీసులకు తెలుపాలని ఎస్పి పేర్కొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**చట్టం, దిల్వార్పూర్ :** దిలవార్ పూర్ మండల కేంద్రంలో బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు. అనంతరం మండలంలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కు చెందిన 31 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. గ్రామంలో పలు ఆలయాలకు, సంఘ భవనాలకు ( మార్కండేయ టెంపుల్, ముదిరాజ్ సంఘం, గురిడే కాపు సంఘం, ఎక్ నాథ్ టెంపుల్, గ్రామంలో సీసీ రోడ్డు, వీర హనుమాన్ ఆలయం) అభివృద్ధి పనులకు భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, తక్కల రమణా రెడ్డి, ముత్యం రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జంగం వీరేష్, శైలేశ్వర్, చంద్రకాంత్, మండల అధ్యక్షులు నర్సా రెడ్డి, సుధాకర్ రెడ్డి నర్సయ్య, భూమేశ్, రాజలింగం, నిరంజన్ రెడ్డి, దీక్షిత్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కృషి చేద్దాం ..



**చట్టం, ముధోల్ :** మహిళాదినోత్సవ వేడుకల్లో భాగంగా మహిళల సాధికారకు కృషి చేస్తూ సమస్త మానవాళిని కాపాడుకోవాలని ఓయూ పరిశోధక విద్యార్థి నాయకులు పాలడుగు శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాలు కొనసాగిస్తూ మహిళల సాధికారతకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న ఓయూ పరిశోధక విద్యార్థి పాలడుగు శ్రీనివాస్ ను ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థి నాయకులు పాలడుగు శ్రీనివాస్ ప్రసంగిస్తూ సమస్త మానవాళికి మహిళలు దిక్సూచి లాంటివారని వారి సాధికారతకు మనమందరం కృషి చేయాలని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముదురు నియోజకవర్గ పలు మండలాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్ భైంసా పట్టణంలోని పులే నగర్ టెక్స కన్సల్టేషన్ ఎస్ గంగాధర్ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ ముధోల్ తాలూకా వైస్ ప్రెసిడెంట్ గోవర్ధన్, ధన మాజీ ఎంపీపీ రామచంద్ర రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ పతంగి కిషన్ పుల్ల తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ స్వతంత్ర చట్టం దినపత్రిక

CHATTAM NEWS


@ChattamTV

మంగళవారం

11.03.2025



# బీసీ సాధికారిత సంఘం బలోపేతానికై కమిటీల ఏర్పాటు




**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** బీసీ సాధికారిత సంఘం పక్షాన సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ సంఘ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి సిరిసిల్ల పట్టణ ప్రధాన కమిటీ, యువత కమిటీ, మహిళా కమిటీలను ప్రకటించి వారికి నియామక పత్రాలను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అందజేశారు, సమావేశానికంటే ముందుగా సంఘం కార్యాలయాన్ని నరేందర్ ప్రారంభించారు, నూతన కమిటీలను ఉద్దేశించి పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతం కొరకు సంఘ కమిటీలు పారదర్శకంగా పటిష్టవంతంగా పనిచేయాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య గారు మాట్లాడుతూ బీసీలు జనాభా ప్రాతిపదిక పైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని అందుకు సరిపడా నిధులను బడ్జెట్లో కేటాయించాలని ముఖ్యంగా బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా పరంగా ఉద్యోగ పరంగా ఎదుగుదల చెందుటకు ప్రభుత్వాలు కృషి చేయాలని బాలయ్య కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బీసీల జనాభా ప్రకారంగా చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని గత ఎన్నికలలో బీసీలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు జిల్లా యువత అధ్యక్ష కార్యదర్శులు అంకారపు మహేష్, గుజ్జే శివరామ్ లు మాట్లాడుతూ నిరుద్యోగ బిసి యువతకు ఉద్యోగాలు ఇతర ఉపాధి అవకాశాలు విద్యలో పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ల ఫీజు రీయంబర్స్మెంట్ వంటి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సంక్షేమం కొరకు బీసీ జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని అన్ని రంగాలలో మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుజ్జె తార ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశం, పత్తిపాక పద్మ, ఆడెపు చంద్రకళ మరియు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా నాయకులు గోశిక శ్రీనివాస్, బీసీ నేత కందుకూరి రామ గౌడ్, నూతనంగా ఎన్నిక కాబడ్డ పట్టణ గౌరవాధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గుజ్జె శివరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి జక్కని రవి, యువత కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అన్నారపు వేణుగోపాల్, వెల్దండి సాయి కృష్ణ, మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వంకాయల కావ్య కొత్వాల్ ప్రమీల, ఉపాధ్యక్షులుగా చింతకుంట పద్మ, కమిటీల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలందరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి:** ఆరోగ్యంపై మహిళలందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి, అలాగే వారి సంక్షేమాన్ని మెరుగుపరచడానికి వైద్య శిబిరం ఎంతో సహాయపడుతుందని కలెక్టర్ అన్నారు. బీపీ, కంటి, రక్తపరీక్షలు, వైద్య సేవలు అందించడం మహిళా ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో కీలకమైనవని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మహిళల సాధారణ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వైద్యులు కలెక్టర్ కు బిపి, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ మహిళా శక్తి క్యాంటీన్లో వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టి స్టాల్ కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, శంకరయ్య, డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్, డిసిఎచ్ ఎస్ డా. బి సురేష్, ఏవో సూర్యారావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా బోథ్ విడిసి ఎన్నికలు

- విడిసి చైర్మన్ గా అల్లకొండ పోతన్న గెలుపు
- బరిలో ముగ్గురు ... రెండు ఓట్లతో పోతన్న గెలుపు



**చట్టం, బోథ్ :** బోథ్ విడిసి ఎన్నిక హోరాహోరీగా సాగింది అధ్యక్ష పదవికి నలుగురు నామినేషన్ వేయగా ఒకరు ఉపసంహరణ అయ్యారు ముగ్గురు బరిలో ఉండగా అందులో 36 కులసంఘ సభ్యుల నుండి ఇద్దరి చొప్పున 76 ఓట్లు ఉండగా అందులో 73 ఓట్లు పోల్ అయాయ్యి అందులో పోతన్నకి 37 ఓట్లు, రాముకి 35 ఓట్లు వచ్చాయి మరో అభ్యర్థి కి ఒక ఓటు వచ్చింది. అలాగే ప్రధాన కార్యదర్శి కి, కోశాధికారి కి ఒక్కో నామినేషన్ వచ్చింది ప్రధాన కార్యదర్శిగా సాయి నాథ్ గౌడ్, కోశాధికారిగా రమాకాంత్ ఎన్నిక అయ్యారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఎన్నికల కమిటీ కి సభ్యులు సన్మానం చేశారు. నూతనంగా ఎన్నిక అయిన కార్యవర్గం కి ఎన్నికల హదక్ కమిటీ సన్మానం చేశారు. ఈ ఎన్నికలు కమిటీలో పుంద్రు దివాకర్ రెడ్డి, రావుల గణపతి, షేక్ అబుడ్, మల్లెపూల శివారెడ్డి, మాసం అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పిటిషన్లపై నిర్లక్ష్యం వహించరాదు..

- నిర్లక్ష్యంగా చేస్తే చర్యలు తప్పవు..
- పట్టణ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ తనిఖీ..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పట్టణ పోలీస్ స్టేషన్ ను సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, నేరాలు జరుగుతున్న తీరు, ఫిర్యాదుదారులతో ప్రవర్తించే విధానం, పోలీస్ స్టేషన్ ఆవరణను, కమాండ్ కంట్రోల్ రూం, సమస్యాత్మక, ముఖ్యమైన ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసుల పనితీరును మెరుగుపరుచుకునేందుకు తగు సూచనలు చేశారు.ఆయన వెంట ఏఎస్పీ చైతన్య రెడ్డి ఉన్నారు.

## ఉద్యోగాల భర్తీ ప్రక్రియను నిలిపివేయాలి



**చట్టం రెంజల్ :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పూర్తయ్యే వరకు ఉద్యోగాల నియామకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రెంజల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరసన దీక్షలను చేపట్టారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కిన్నెర మోహన్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలను ప్రారంభించారు. నిండు శాసనసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రోజునే వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల భర్తీ చేస్తామని మాట్లాడిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు.అయినప్పటికీ ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకముందే ఫలితాలను ప్రకటించడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు.వర్గీకరణ పూర్తయ్యే వరకు అన్ని రకాల ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఉద్యోగ నియమాకాలను నిలిపివేసే వరకు మండల కేంద్రాలలో చేపడుతున్న నిరసన దీక్షలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.షమీమ్ అక్తర్ నివేదికలో అనేక లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు.అవి మాదిగ కులాలకు శాపంగా మారనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.లోపాలను సరిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ నాయకురాలు సత్తెక్క,యమునమ్మ,ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి,ఎమ్మెస్పీ నాయకులు జాదవ్ ఫకీర నాయక్,బండారి భూమన్న,బంటు సాయిలు,బండారి సాయిలు,బొమ్మ పోశెట్టి,బొమ్మ వడ్డెన్న,డప్పు గంగారాం,తాడేం అబ్బయ్య,బండారి అశోక్,బండారి రాములు, భూమన్న తదితరులు పాల్గొన్నారు.


## తూప్రాన్ సి.హెచ్.సి లో అందుబాటులో లేని డయాలసిస్ సేవలు

- సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా ఉన్న యంత్రం
- వెంటనే ఉపయోగంలోకి తేవాలన్న భాజాపా నాయకులు



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించి మూడు నెలలైన డయాలసిస్ సేవలు అందుబాటులోకి తేవడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని భారతీయ జనతా పార్టీ తూప్రాన్ అధ్యక్షుడు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ విమర్శించారు. సోమవారం స్థానిక సి.హెచ్.సి నీ సందర్శించి ఆస్పత్రి సుపరింటెండెంట్ అమర్ సింగ్ తో చర్చించారు. వెంటనే ఉపయోగంలోకి తేవాలని భాజాపా నాయకులు డిమాండ్ చేశారు. డయాలసిస్ రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 23 నెలల క్రితం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేసినప్పటికీ, ఈ సౌకర్యం పని చేయడం లేదని అన్నారు. దీనివల్ల ఈ ప్రాంతంలోని కిడ్నీ రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తూప్రాన్ మండలమే కాకుండా చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి 100 మంది డయాలసిస్ రోగులు ఉన్నారన్నారు. ఇక్కడ డయాలసిస్ సేవలు పనిచేయకపోవడం వల్ల వారు సుదూర కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా కఠినమైన వేసవి నెలల్లో ఇది చాలా కష్టం అని అన్నారు. రోగులు సుదీర్ఘమైన మరియు అసౌకర్యవంతమైన ప్రయాణాలపై తమ వేదనను వ్యక్తం చేశారు, నిస్సహాయత మరియు నిరాశను వ్యక్తం చేశారు. "మేము చాలా బాధపడుతున్నాము కొన్నిసార్లు ఆలస్యం కారణంగా మేము చనిపోయే అవకాశం ఉన్నందున" ప్రభుత్వ తక్షణ జోక్యం కోరుతూ అన్నారు. బిజెపి తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. యూనిట్‌ను ఏకీకృతం చేయడంలో కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం అని అన్నారు. "కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ క్లిష్టమైన సమస్యను పరిష్కరించడానికి కూడా సమయం ఇవ్వడం లేదు అని విమర్శించారు. ప్రజల ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు అని ఆయన అన్నారు. వెంటనే డయాలసిస్ చికిత్స ప్రారంభించాలని డిమాండ్ చేశారు. "జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని డయాలసిస్ యూనిట్‌ను మరింత ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ సంకే యాదగిరి, టౌన్ ఉపాధ్యక్షుడు మధుసూదన్, రాకేష్, మహేష్ దళితులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ అప్ డేట్ కు అడ్డగోలు వసూలు




**చట్టం కామారెడ్డి ప్రతినిధి:** ఆధార్ అప్ డేట్ చేసేందుకు, మార్పులు చేర్పులు చేసేందుకు నిర్దేశత రుసుము కంటే పలు ఆధార్ సెంటర్ నిర్వహకులు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గడిరోడ్లో గల ఆధార్ సెంటర్లో నిబంధనలకు విరుద్ధంగా ఆధార్ అప్డేట్ కోసం వచ్చే ప్రజల నుంచి 50 రూపాయలు తీసుకోవాల్సి ఉండగా రూ.130 తీసుకుంటూ, వంద రూపాయలు తీసుకోవాల్సి ఉండగా 150 రూపాయలు తీసుకుంటూ ఆధార్ సెంటర్ అప్డేట్ కోసం వచ్చే వారి నుండి అక్రమంగా వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదు రావడంతో కామారెడ్డి పట్టణ రెవెన్యూ ఆఫీసర్ నరసింహారెడ్డి సెంటర్ను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తేలడంతో ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానని తెలిపారు.

**ఆధార్ సెంటర్ లను తనిఖీ చేయనిఅధికారులు**

జిల్లావ్యాప్తంగా ఆధార్ సెంటర్లను ఆధార్ జిల్లా అధికారులు తనిఖీలు చేయవలసి ఉండగా అధికారులు మాత్రం తనిఖీలు చేయక, రికార్డులను పరిశీలించకపోవడంతో పలువురు ఆధార్ సెంటర్ల నిర్వాహకులు ను ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నామయి. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఆధార్ సెంటర్లో ఈ అక్రమ వసూలు జరుగుతున్న ప్రైవేటు వ్యక్తికి అగ్రిమెంట్ ఇచ్చినా బిఎస్ఎన్ఎల్ అధికారులు కానీ ఆధార్ సెంటర్ జిల్లా అధికారులు కానీ తనిఖీలు చేయకపోవడంతో నిర్వాహకులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం



**చట్టం, బాసర :** రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర ఆర్జీయూకేటీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులను సమాజ సేవ, సామాజిక అవగాహనను ప్రోత్సహించడానికి విద్యార్థులను పాల్గొనేలా లక్ష్యంగా మూడు రోజుల నివాస శిబిరాన్ని నిర్వహించారు అని కళాశాల వైస్ ఛాన్స్లర్ గోవర్ధన్ తెలిపారు. మార్చి 8 నుండి 10 వరకు జరిగిన ఈ శిబిరం ముధోల్ సోమవారం ముధోల్ మండలంలోని విట్టోలి , విట్టోలి తండా, రాజ్ తండాలో జరిగింది. స్వచ్ఛంద సేవ, పరిశుభ్రత డ్రైవ్, విద్యపై అవగాహన ప్రచారాలు, పరిశుభ్రత, డ్రగ్ అవగాహన, ట్రాఫిక్ ప్రోటోకాల్‌లు, లింగ సమానత్వం, సాంస్కృతిక వారసత్వ సంరక్షణ వంటి వివిధ సామాజిక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడానికి వీలు కల్పించింది. ఈ శిబిరం సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలను కూడా ప్రోత్సహించింది. విద్యార్థులు స్థానిక నృత్య రూపాలను ప్రదర్శించారు. గ్రామస్తులు వారి సాంస్కృతిక వారసత్వాన్ని అభ్యసించడం, వారికి అందించడం కొనసాగించమని ప్రోత్సహించారు. NSS సెల్ ప్రయత్నాలను గ్రామస్తులు బాగా స్వీకరించారు, వారు విద్యార్థుల ప్రమేయం, మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చొరవ సమాజ సేవ స్ఫూర్తిని మరియు సానుకూల మార్పును తీసుకురావడంలో యువత పాత్రను ప్రదర్శించింది. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ డీన్ ఆఫ్ సైన్సెస్ డాక్టర్ పి. విట్టల్, ఎంఈఓ రమణ రెడ్డి, గ్రామ కార్యదర్శి అనుష, ప్రధానోపాధ్యాయుడు రమేష్, జర్నలిస్ట్ రామారావు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. రాకేష్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు లకుమా దేవి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్. శ్రావణ్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ రమాదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**చట్టం భైంసా :** నిర్మల్ జిల్లా ముదురు నియోజకవర్గంలోని భైంసా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గం పలు మండల గ్రామాలకు చెందిన బాధ్యత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు మొత్తం 4 లక్షల 50వెల రూపాయల వరకు చెక్కులను ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ రామచంద్ర రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, మాజీ ఎంపీపీ బోజారం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శబరిమాత 13వ ఆలయ వార్షికోత్సవంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**చట్టం, బోథ్ :** మండలంలోని కౌట B గ్రామంలో నిర్వహించిన శ్రీ శబరి మాత 13 వ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని పల్లకి ఊరేగించి ప్రత్యేక పూజలు చేసి నృత్యం చేసి భక్తులకు ఉత్సాహపరిచారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు భక్తి మార్గంఅలవర్చుకొని భక్తి శ్రద్ధలతో మెలగడం వల్ల మనసు ప్రశాంతత లభిస్తుంది అని అన్న యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలి అని అన్నారు. వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో బాలిక చిక్రం లాలిత్య అనుమానాస్పద మృతి



**చట్టం, బోథ్ :** ఇచ్చోడ మండలం కేంద్రంలోని స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చిక్రం లాలిత్య నిన్న రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా సోమవారం పోస్టుమార్టం నిమిత్తం బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హుటా హుటిన బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మరో ఆదివాసీ బిడ్డ చిక్రం లాలిత్య (మోర్ఖండి గ్రామం బజార్హత్నూర్ మండలం చిక్రం రాజేష్ కూతురు ) మృతి చెందింది అని అన్నారు. అక్కడ సంబధిత అధికారులను కుటుంబ సభ్యులు ప్రశ్నించగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అని బోథ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధితురాలి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలి అని ప్రభుత్వానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశారు. అనంతరం అంత్యక్రియలకు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.

## కేజీబీవి పాఠశాల ఆకస్మిక తనిఖీ



**చట్టం, నర్సాపూర్ :** నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవి (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం) లో సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్. అనంతరం ఎమ్మెల్యేలు పాఠశాలలోని సౌకర్యాలను, విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా యోగ తో పాటు క్రీడలు ఆడిపిస్తున్నారా మంచినీటి సౌకర్యం స్నానాలకు సరిపడా నీరు అన్ని మౌలిక వసతులు సరిగా ఉన్నాయా అంటూ పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థినులకు అన్ని విధాలుగా ఉన్నాయా అంటూ విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచిస్తూ, ఏటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణ మొత్తం సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యానారాయణ గౌడ్, మండల అధ్యక్షులు నరేందర్, నాయకులు సవీన్, దత్తురాం, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్, రాజు, గంగారాం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజ చేసిన ఎమ్మెల్యే




**చట్టం రాజంపేట :** రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామ ముదిరాజ్ సంఘం ఆహ్వానం మేరకు ఫంక్షన్ హాల్ భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన కామరెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణా రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు బూత్ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిజెపి జిల్లా స్థాయి కమిటీ నియామకం నియమించినట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తెలిపారు. దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రధాని నరేంద్ర మోడీ యొక్క డ్రిమ్ మిషన్ ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కమిటీలు వేస్తున్నదనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా నలగామ శ్రీనివాస్ (,గజ్వేల్), కో కన్వీనర్లుగా తోడుపునూరి వెంకటేశం (సిద్దిపేట), భూరెడ్డి విభిషన్ రెడ్డి (దుబ్బాక) లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## రామగుండం సీపీ ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



**చట్టం రామగుండం కమిషనరేట్:** నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ (సి.పి) అంబర్ కిషోర్ ఝా ను సిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

## పేద మహిళకు కుట్టు మిషన్ అందజేసిన శైలేష్ గుప్తా...

- ఆర్థిక స్వావలంబనతోనే మహిళల అభివృద్ధి సాధ్యం..
- సేవ చేయడంలోనే ఆనందం..




**(చట్టం కామారెడ్డి ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా చెందిన మహిళకు కుట్టు మిషన్ అవసరమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఆర్యవైశ్య నాయకులు వందనపు శైలేష్ గుప్తా ను సంప్రదించడంతో వెంటనే స్పందించి మనుగుల కుమారి కి కుట్టుమిషన్ ను హైదరాబాద్ లో అందజేయడం జరిగింది. ఈ సందర్భగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ఆర్థిక స్వాలంబనతోనే సాధ్యమవుతుందని,వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి మార్గాలతో ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు.గతంలో కూడా మహిళల అభ్యున్నతి కోసం వారికి కుట్టుమిషన్లను అందజేసిన వందనపు శైలేష్ గుప్తా ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్యవైశ్య మహిళా నాయకురాలు ఉప్పల శారద మాట్లాడుతూ పేద మహిళ కోసం కుట్టు మిషన్ అందజేయడం శైలేష్ గుప్తా కు ఉన్న సామాజిక బాధ్యతకు నిదర్శనమని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉప్పల శారద కు ప్రత్యేక కృతజ్ఞతలను శైలేష్ గుప్తా తెలియజేశారు.

## ఆదివాసి గిరిజన విద్యార్థులను చిన్న చూపు చూస్తే ఊరుకోము



**చట్టం నేరడిగొండ :** రోజురోజుకు గురుకుల పాఠశాలలు గిరిజన విద్యార్థులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం ఖండించకపోవడం సిగ్గుచేటు అని జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని చిక్రమ్ లాలిత్య అనుమానస్పదంగా మృతి చెందింది. మృతి పట్ల కారణాలు ఏంటి అని అధికారులపై మండిపడ్డారు వెంటనే అధికారులు మృతి ఎలా జరిగిందో వివరాలు అందించాలని అన్నారు. బజార్ హతునూర్ మండలంలోని మోర్ఖండి గ్రామానికి చెందిన చిక్రమ్ లాలిత్య గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువు తుంది. సోమవారం ఉదయం తోటివిద్యార్థులు లేచి పక్కనే పడుకున్న లాలీత్య ను లేపగా ఎంతకు లేవకపోవడంతో లేవడం లేదని అనడం అధికారులను సరి కాదని మహేందర్ జాదవ్ అన్నారు. ఉటావుటీనా బోథ్ హాస్పిటల్కి తీసుకుపోవడం సరికాదన్నారు. డిమాండ్ వీరి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ఇరవై లక్షల రూపాయలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఇప్పించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన లంబాడీల ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్, లైవ్ నాయకులు జిల్లా ఇంచార్జ్ పాండు నాయక్, బోత్ నియోజకవర్గం ఇంచార్జ్ వసంత్ నాయక్, నేరడిగొండ మండలం ఇంచార్జ్ సందీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర స్వామి ఆలయానికి లక్ష 13 వేల విరాళం

- రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది, జి, శివకుమార్ గౌడ్



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయానికి రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి,శివకుమార్ గౌడ్ లక్ష 13వేల రూపాయల విరాళంఅందజేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. సోమేశ్వర స్వామి దేవాలయం పక్కనే నిర్మిస్తున్న నిత్యారాధన నివేదన వంటగదికి ఇదివరకే జి,శివకుమార్ గౌడ్ విరాళం అందజేస్తా నని ప్రకటించిన విషయం తెలిసిందే. 13 వేల రూపాయల విరాళాన్ని దేవాలయ పూజారి కీర్తిశేషులు శాస్త్రుల అనంతరామ శర్మ కుమారులు శాస్త్రుల రాజశేఖర్ శర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ న్యాయవాదులు వజ్జ హనుమంతు వజ్జ సాయికిరణ్, వంజరి కొండల్, బల్కంపేట భాస్కర్, కే అర్జున్, కే సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** భారతదేశంలో విద్యా విప్లవానికి మార్గదర్శకురాలిగా నిలిచిన సావిత్రిబాయి పూలే జయంతిని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయం ఎదుట సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సావిత్రిబాయి పూలే భారతీయ సమాజంలో సమానత్వం, విద్య, మహిళా హక్కుల కోసం పోరాడిన గొప్ప మేధావి అని కొనియాడారు. నేటి యువత ఆమె ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని, మహిళా సాధికారత, విద్యా ప్రాముఖ్యతను ప్రచారం చేయడమే సావిత్రిబాయి పట్ల గౌరవాన్ని చాటే మార్గమని పేర్కొన్నారు. సమాజంలో అసమానతలను తొలగించి సమానత్వాన్ని స్థాపించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి సాయి చావాన్, ప్రకాశ్, ముకేశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అరెకటిక మహాసభకు కుల బంధువులందరు ఆహ్వానితులే

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోయల్ కార్ నరేష్**



**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగే అరె కటిక మహాసభకు అరె కటికే వారంతా పాల్గొని సభను విజయవంతం చేయాలని అరె కటిక హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోయల్ కార్ నరేష్ ఓ ప్రకటన లో కోరారు. తేదీ:11 03 2025 రోజు సాయంత్రం 4 గంటలకు రవీంద్ర భారతిలో మంత్రులతో సమావేశం ఉంటుందని, ఈ సమావేశంలో కుల సమస్యలు చర్చించడం జరుగుతుంది, ప్రస్తుత పరిస్థితిలో విపరీతంగా మేకల ధరలు పెరగడం తో గ్రామీణ ఆర్ కటికలు రేట్లు పెంచుకొనే పరిస్థితి లేక, గ్రామ అభివృద్ధి కమిటీలకు బందీలు అయి చాలా నష్టపోతున్నారు, వెంటనే ఈ సమస్యపై ప్రభుత్వం ద్రుష్టి సారించి అరె కటికలను ఆదుకోవాలని కోరారు. అరె కటిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అరె కటిక నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అజ్మన్ కార్ రవి, మీడియా కన్వీనర్ వాన్కార్ రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కబ్జా చేసిన భూమిని ఇప్పించండి..

- తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బాధితులు సులోచన దేవి
- వారం రోజుల్లో సర్వేర్ ని పంపించి పరిశీలిస్తాం
- తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడి




**చట్టం,బాలనగర్ :** బాలనగర్ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 139/1 సర్వే నెంబర్, 139/2 లలో మొత్తం రెండు ఎకరాలకు పైగా భూమి కబ్జాకు గురైందని, తమ భూమి తమకు తిరిగి వచ్చేలా అధికారులు చొరవ తీసుకోవాలని బాధితులు పి. సులోచన దేవి స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సోమవారం ఈమెరకు ఆమె తమ కుమారుడితో కలిసి తాసిల్దార్ కార్యాలయం ముందు కాసేపు నిరసన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి తమకు న్యాయం చేయాలని అధికారుల కు విన్నవించినప్పటికీ తమకు న్యాయం దక్కడం లేదన్నారు. తాము ఎన్నో ఏళ్ల నుండి భూ కబ్జాలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవించేవారమని, ఇప్పుడు తమ భూమి కబ్జాకు గురైందని, తమ కుమారులు ఏ ఉద్యోగం లేకుండా ఉన్నారని వ్యవసాయం చేసుకొని జీవనం సాగించే తమకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

**దరఖాస్తు స్వీకరించాం.. వారం రోజుల్లో సర్వేలను పంపించి పరిశీలిస్తాం...**

**తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

భూమి కబ్జాకు గురైందని ఓ మహిళ ఇచ్చిన దరఖాస్తు ను తాము స్వీకరించడం జరిగిందని, వారం రోజుల్లో సర్వేయర్ ను పంపి సర్వే చేయించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తామని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. కబ్జా చేసిన వారిని, కబ్జాకు పాల్పడిన వారిని ఇద్దరినీ పిలిచి విచారణ చేస్తామన్నారు. చట్ట ప్రకారం తాము ముందుకెళ్లడం జరుగుతుందని ఈ సందర్భంగా తాసిల్దార్ స్పష్టం చేశారు.

## నాయకులు, అధికారుల ఇంట్లలో పనిచేయకూడదు..

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- ఆఫీసులో టైంపాస్ చేయకండి..
- మున్సిపల్ శాఖపై కెవిఆర్ సీరియస్..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** పట్టణంలోని మున్సిపాలిటీలో కొందరు పారిశుధ్య కార్మికులు పని చేయకుండా వేతనాలు తీసుకుంటున్నారని, ఈ విషయమై మార్పు రావాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి హెచ్చరించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల కార్మికులు, యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులు నిబద్ధతతో పని చేయాలని, లేకుంటే విధుల నుంచి ఉన్నతాధికారులు తొలగిస్తారని హెచ్చరించారు. అవుట్ సోర్సింగ్ కార్మికులు కొందరు ఇన్ ఫార్మర్లుగా మాత్రమే పనిచేస్తున్నారని, తీరు మార్చుకోవాలని సూచించారు. ఏ అధికారి ఇళ్లలోనూ కార్మికులు పనిచేయవద్దని చెప్పారు. కార్మికులకు జీతాలు, ఈఎస్ఐ, పీఎఫ్ పూర్తయిన తర్వాతే బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

## జయహో టీమ్ ఇండియా




దుబాయి వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్ జట్టు మీద చక్కని ప్రతిభ కనబరచి విశ్వ విజేతగా భారత్ నిలవడం అభినందనీయం న్యూజిలాండ్ పై భారత్ ఘనవిజయంతో భారత్ లో సంబరాలు అంబరాన్ని అంటాయి మూడోసారి ట్రోఫీ కైవసంతో ఆనందం వ్యక్తము అవుతూ వుంది క్రికెట్ అభిమానుల సంబరాలలో మునిగారు దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో భారత్ న్యూజిలాండ్ జట్లు తలపడ్డాయి. న్యూజిలాండ్ పై భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. న్యూజిలాండ్ బ్యాటర్లలో డారిల్ మిచెల్ బ్రాస్ వేల్ దాటిగా ఆడి అర్థ సెంచరీలు సా ధించి జట్టును ఆదుకున్నారు ముందుగా టాస్ గెలిచిన న్యూ జిలాండ్ బ్యాటింగ్ ఎంచుకుంది న్యూజిలాండ్ ఓపెనర్ విల్ య్యాంగ్ 15 పరుగులు, రచిన్ రవీంద్ర 37 పరుగులు ,కెన్ విలి యంసన్స్ 11 పరుగులు,డారీ ల్ మీచల్ 63 పరుగులు, టాంలాతం 14 పరుగులు, గ్లెన్ ఫిలి ప్స్ 34 పరుగులు, బ్రాస్ వేల్ నాటౌట్ 53 పరుగులు, మీచ ల్ శాంటన్నర్. రన్ అవుట్ 8 పరుగులు, నతాన్ స్మిత్ నాటౌట్ జీరో ఎక్స్ ట్రాలు 16 పరు గులతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లను కోల్పోయి 251 పరుగులు చేసింది. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి రెండు వికెట్లు కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు రవీంద్ర జడేజా ఒకవికెటు మమ్మద్ షమీ ఒక వికెట్ తీశారు. అనం తరం 252 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన భారత ఓపెనర్ లు రోహిత్ శర్మ శుభమన్ గిల్ ఆరంభ నుంచి ఆచితూ ఆడారు కెప్టెన్ రోహిత్ శర్మ చెలరేగి సిక్స్ లు ఫోర్ లతో విరుచుకు పడ్డాడు అర్థ సెంచరీ చేసుకున్న తర్వాత 76లకు అవుట్ అ య్యాడు శుభమన్ గ్గిల్ 31 ప రుగులు ఆ వెంటనే విరాట్ కోహ్లీ ఒక పరుగు చేసే అవుట్ అయ్యాడు..ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్ అక్షర పటేల్ కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దారు శ్రేయస్ అయ్యద్ 48 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు అక్షర్ పటేల్ 29 పరుగులు చేసి అవుట్ అయ్యాడు . కేఎల్ రాహుల్, నాటౌట్ 34 పరు గులు హార్దిక్ పాండ్యా. 18 పరుగులకు అవుట్ అయ్యాడు. రవీంద్ర జడేజా నాటౌట్ 9 పరుగులు చేయ దంతో ఆరు వికెట్ల కోల్పోయి 254 పరు గులు చేసి విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. జయహో భారత్ సమిష్టిగా ఆడి జట్టు విజయంలో పాత్ర పోషించిన జట్టుకు అభినందనలు



**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా 9848445134**

## సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకై పోరాడాలి



- బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు

**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రిబాయిపూలే సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని వారి ఆశయాల సాధనకు అంకిత భావంతో పోరాడాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పోచమ్మ మైదాన్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ భర్త జ్యోతిరావు పూలే సహకారంతో 1847లో పూణేలో శూద్ర కులాల బాలికల కోసం మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేసి విద్యా బుద్ధులు నేర్పారని, అగ్రవర్ణాల వారు అనేక విధాలుగా అవమాన పరిచిన మొక్క వోని ధైర్యంతో లక్ష్య సాధన కోసం దీక్షతో కృషి చేశారన్నారు మానవ హక్కుల గురించి సామాజిక సమస్యలపై స్త్రీలను చైతన్య పరచడానికి మహిళా సేవా మండల్ ఆమె స్థాపించి మూఢనమ్మకాలకు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు. పూణేలో ప్లేగు వ్యాధి వ్యాపించినప్పుడు పేదలకు దగ్గరుండి సేవలందించి చివరికి ఆ వ్యాధికి గురై 1897మార్చి10న తుదిశ్వాస వదిలిందన్నారు. బడుగువర్గాలకోసంజీవితాంతంపోరాడిన పూలే జీవితాన్ని స్పూర్తిగా తీసుకొని సమాజంలోని రుగ్మతలపై పోరాడేందుకు దీక్షతో కృషి చేయాలని అన్ని వర్గాల ప్రజలకు వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వలభోజు వెంకన్న, సిపిఐ మండల కార్యదర్శి బుస్సా రవీందర్, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు మేడిది అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు పరికిరాల రమేష్, బచ్చలస్వప్న, సిహెచ్.భాగ్యలక్ష్మి, యారమల్లయ్య, కె.చందు, యల్.దస్రు, సుకన్య, మాధవి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్



**చట్టం, అబ్దుల్లాపూర్మెట్ :** పసుమాములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ వారి "విద్యాధన్ ప్రాజెక్టు"లో భాగంగా సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను స్థానిక కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావిజేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ చైర్మన్ మల్కన్న విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు కష్టపడి పట్టుదలతో చదివి అత్యధిక మార్కులు సాధించాలని, అదేవిధంగా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మల్కన్న ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్లాప్ అధ్యక్షుడు రమేష్, ప్రాజెక్టు కోఆర్డినేటర్లు పూజ, రమేష్, శ్రవణ్, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రానికి సమీపంలో తెరిచిన జిరాక్స్ సెంటర్



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్ష సెంటర్ల సమీపంలో గల జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాగా, కామారెడ్డి పట్టణంలో ఓ పరీక్ష కేంద్రం సమీపంలో సోమవారం జిరాక్స్ సెంటర్ తెరిచి ఉంచడం పలు అనుమానులకు తావిస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్గా సాయి చైతన్య బాధ్యతల స్వీకరణ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా పోతరాజు సాయి చైతన్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2016 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన సాయి చైతన్య మొన్నటి వరకు నార్కొటిక్స్ విభాగం ఎస్పీగా పనిచేశారు. ఇటీవల రాష్ట్రంలో 21మంది ఐపీఎస్ ల బదిలీ సందర్భంగా సాయిచైతన్యను నిజామాబాద్ సీపీగా నియమించిన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం నగరంలో ప్రసిద్ధ నీలకంఠేశ్వర దేవాలయంలో సతీసమేతంగా కొత్త పోలీస్ కమిషనర్ పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీగా బాధ్యతలు చేపట్టారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇస్తానని కొత్త కొత్వాల్ పోతరాజు సాయి చైతన్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సాయి చైతన్యను జిల్లా పోలీస్ అధికారులు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

## కామారెడ్డి జిల్లా ఎస్పీగా రాజేష్ చంద్ర బాధ్యతల స్వీకరణ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా ఎస్పీగా రాజేష్ చంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీని కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సింధు శర్మ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న ఎస్పీ సింధు శర్మ ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీయిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారించాలని సూచించారు. ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.

## ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

- కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్ల ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు 3యి. సోమవారం ప్రజావాణి లో (101) ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల 3రపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, ధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
మంగళవారం
11.03.2025


# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**చట్టం మెదక్ ప్రతినిధి :** సాగు నీటి నిర్వహణ, సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం, హైదరాబాదు సచివాలయం నుంచి సాగు నీటి నిర్వహణ, సరఫరాపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ పీ. గోపి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య మాధ్యమం) ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ నగేష్, ఏఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, లతో కలిసి జిల్లా కలెక్టర్ ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి మాట్లాడుతూ.. నీటి పారుదల, వ్యవసాయ, విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు ఎక్కువ మోటార్లు పెడుతున్నారని, చివరి ఆయకట్టు వరకు కూడా సాగు నీరు అందించాలని, సాగు నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఎక్కడా పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ వ్యవసాయ అధికారులతో సమావేశమై తగు సూచనలు సలహాలు అందిస్తూ ఇరిగేషన్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు కచ్చితంగా క్షేత్రస్థాయిలో ఉండాలని, వరి పంట సాగునీరు అందించేందుకు వేసవి ని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కలిపించాలన్నారు. రైతులకు సాగునీరు సరఫరా పై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఏఓ ) వినయ్, నీటిపారుదల శాఖ ఈఈ, శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దర్శించుకున్న రూరల్ ఎమ్మెల్యే



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామం లో శ్రీ లక్ష్మ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై దైవ ఆశీస్సులు పొందుకున్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం వలనే జరిగినాయి అని ఆయన అన్నారు. అనంతరం మహిళలు ఆయనను సన్మానించి మహిళా భవనానికి సహకరించాలని ఆయనను కోరారు. ఆయన వెంటనే స్పందించి క్యాంప్ కార్యాలయానికి వచ్చి మీకు ఏ సహకారం కావాలన్నా ఆయన చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత పులి సంచారం



**చట్టం, నవీపేట్:** నవీపేట్ మండలం యంచ గ్రామ పంచాయతీ పరిధిలోని అల్జాపూర్ గ్రామ శివారులో సోమవారం చిరుత పులి సంచారం కలకాలం రేపింది. గ్రామ శివారులోని చెరువు కట్టపై చిరుత పులి ఆనవాళ్లు కనిపించగా గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. గ్రామస్తులు ద్వారా సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు చిరుత పులి సంచరించిన ప్రదేశాన్ని పరిశీలించగా చిరుత పులి ఆనవాళ్లు కనిపించాయి. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ చిరుత పులి సంచరిస్తున్న మాట వాస్తవమేనని చిరుత పులి యొక్క ఆనవాళ్లు కనిపించాయని అన్నారు. గ్రామస్తులు రాత్రి వేళలో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. త్వరలోనే బోను ఏర్పాటు చేసి పులిని బంధిస్తామని పేర్కొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో కోడుగుడ్డు పై ఆరా




**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండలంలోని వాడి గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని సోమవారం మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ పరిశీలించారు. భోజనంలో కోడుగుడ్డు ఎందుకు పెట్టడలేం లేదని నిర్వాహకులను ప్రశ్నించారు. బర్డ్ ఫ్లూ వచ్చి నాప్పటినుండి పెట్టడం లేదని నిర్వాహకులు తెలిపారు. నాణ్యమైన వంట సామాగ్రిని సేకరించి విద్యార్థులకు భోజనం అందజేయాలని సూచించారు. నిర్వాహకులు శుభ్రతను పాటించాలన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాళీ ప్రసాదరావు



**చట్టం /పరకాల:** పరకాల నియోజకవర్గం పరకాల పట్టణం సీతారాంపురం గ్రామానికి చెందిన పూర్వ ఏబీవీపీ నాయకులు అడప రాజు తమ్ముడు పరకాల బిజెపి నాయకులు కీర్తిశేషులు శ్రీకాంత్ కుమార్తె చి" భగవతి సారీ ఫంక్షన్ వేడుకలో బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని కానుక అందజేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతిలాల్, బెజ్జంకి పూర్ణ చారి,నాయకులు కుక్కల విజయ్ కుమార్, మార్త రాజభద్రయ్య, పావుశెట్టి శ్రీనివాస్, పాలకుర్తి తిరుపతి, పున్నం అశోక్, బూత్ అధ్యక్షులు ఉడుత చిరంజీవి, ముత్యాల దేవేందర్, తడాఖా విక్రం, గునిగంటి రఘుపతి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సారపాక లో నూతన పోలీస్ స్టేషన్ నిర్మించాలి



**చట్టం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** బూర్గంపాడు మండల పరిధిలో ఒక పోలీస్ స్టేషన్ ఉంది కానీ, స్టేషన్ యొక్క పరిధిలో అనేక గ్రామాలు ఉన్నాయి. అయితే ఒక ఫిర్యాదు మీద స్టేషన్ కి వెళ్లాలంటే బూర్గంపాడు మండలానికి లోపలికి ఉన్న స్టేషన్ కి దూర ప్రాంతాలలో ఏదైనా క్రైమ్ జరిగిన వారు వచ్చి ఫిర్యాదు ఇవ్వడానికైనా లేకపోతే, ఇలా సమస్య మీద 100 డయల్ చేస్తే వారు ఆ చివర నుంచి ఈ చివరకి వచ్చేసరికి అప్పటికే మొత్తం అయిపోతుంది. అలాగే మండల పరిధిలో అత్యధిక క్రైమ్ రేట్ గల ప్రాంతాలు స్టేషన్ కి దూరంగానే ఉన్నాయి. అవి సారపాక కు దగ్గరగా ఉన్న ప్రాంతాలు కావున బూర్గంపాడు స్టేషన్ నుంచి పెట్రోలింగ్ వాహనాలు ఎన్ని ఉన్నా వారు రోజు అంత కష్టం చేయలేరు కాబట్టి సారపాక ప్రాంతంలో ఒక నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి క్రైమ్ రేట్ తగ్గించగలరని, అలాగే పేపర్ బోర్డులో జరిగే వాటి మీద చర్యలు వేగవంతంగా తీసుకోవడానికి మరియు సారపాకలో పోలీస్ స్టేషన్ ఉండడం వలన నిరంతర గస్తీ ఉండటం వలన గాంధీనగర్ లాంటి ఏరియాలలో అసాంఘిక కార్యకలాపాలు మరియు యాంటీ సోషల్ యాక్టివిటీస్ జరగకుండా, ఆకతాయిలకు అడ్డుకట్టగా అలాగే, సారపాక జంక్షన్ వద్ద అనునిత్యం చెక్ పోస్ట్ ద్వారా గంజాయి తరలింపుకు పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చు. కావున సారపాకలో ఒక నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి క్రైమ్ రేట్ తగ్గించగలరని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నత అధికారి, తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి ,పోడుతూరి ప్రేమ్ సాయి, గుగులోతు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ బకాయిలు వెంటనే చెల్లించాలి



**చట్టం: శంకరపట్నం :** శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాత బకాయిలు చెల్లించాలి, పని చేసిన కార్మికులకు ఇప్పటికీ పాత బకాయిలు చెల్లించలేదని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పనిచేసే చోట కనీస సదుపాయాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వెంటనే కల్పించాలని కోరారు. రోజు కూలి పెంచాలని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో, రోజు కూలిని 800 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. పని చేయాలనుకునే ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డులు ఇవ్వాలని కోరారు.ప్రతి వారం పేస్లిప్‌లు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన 150 పని దినాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ఉపాధి కూలీలకు పనిముట్లు, పెద్ద బారతట్టలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు.పని ప్రదేశాల్లో వాటర్ ట్యాంకర్లు, మెడికల్ కిట్లు వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వడ్ల రాజు హెచ్చరించారు.

## ప్రజావాణి అర్జీలకు గుణాత్మక పరిష్కారం చూపాలి



- టైం బౌండ్ లో ఫిర్యాదులు , వినతులు పరిష్కరించాలి
- 60 దరఖాస్తులు స్వీకరణ
- ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ రాజ్

**చట్టం, మెదక్ ప్రతినిధి :** ప్రజావాణి అర్జీలకు... గుణాత్మక పరిష్కారం ( క్వాలిటీ అఫ్ డిస్పోషల్) చూపాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వ జిల్లా అధికారులకు సూచించారు. టైం బౌండ్ లో ప్రజా ఫిర్యాదులు , వినతులు పరిష్కరించాలన్నారు. మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజావాణికి (60) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు పెండింగ్ లో ఉండకుండా చూసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అభినవ్ అభిలాష



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ఆమె పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, భూ సంబంధిత, అటవీ, వ్యవసాయం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డులు వంటి దరఖాస్తులను పరిష్కరించాలని ప్రజలు అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్1 ఫలితాలు విడుదల..




**చట్టం;** తెలంగాణ గ్రూప్1 పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెయిన్స్ పరీక్షల ప్రొవిజనల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు లాగిన్ వివరాలతో మార్కులు చూసుకోవచ్చని పేర్కొంది. ప్రొవిజనల్ మార్కులను టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. ఈ నెల 24వరకు రీకౌంటింగ్‌కు అవకాశం కల్పిస్తున్నామని.. రూ.1000 చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది. ఇక రీకౌంటింగ్ అనంతరం జనరల్ ర్యాంక్స్ జాబితాను ప్రకటించనున్నట్లు పేర్కొంది. 563 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ చివరివారంలో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు జరగ్గా.. 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

## ఘనంగా న్యూస్ తెలంగాణ రిపోర్టర్ దాది మల్లేష్ జన్మదిన వేడుకలు




**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం న్యూస్ తెలంగాణ రిపోర్టర్, శివ సాయి బిక్స్ ప్రొప్రైటర్ దాది మల్లేష్ జన్మదిన వేడుకలు ఆయన స్నేహితులు, అభిమానులు, తోటి పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆయన శ్రేయోభిలాషులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్నేహితులు, అభిమానుల మధ్య శివ సాయి బిట్స్ ఆవరణలో ప్రత్యేకంగా ఆయన స్నేహితులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులకు అభిమానులకు న్యూస్ తెలంగాణ రిపోర్టర్ దాది మల్లేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**చట్టం /పరకాల :** పరకాల పట్టణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు రూ.200 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిలకు కృతజ్ఞతగా పరకాల పట్టణంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమ న్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి బైకును ఢీకొట్టిన కారు ఇద్దరికి తీవ్ర గాయాలు



**చట్టం: శంకరపట్నం :** శంకరపట్నం మండలం తాడికల్ దుర్గమ్మ గడ్డ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో కారు అదుపు తప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన వివరాలు... ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి కారు డివైడర్‌ను ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న చల్లూరి రాజయ్య (56), కొండాల్ రెడ్డి (48) గాయపడ్డారు. రాజయ్యకు తలకు, చేతికి గాయాలయ్యాయి. కొండాల్ రెడ్డి కాలికి స్వల్ప గాయమైంది. వారు వ్యక్తిగత అవసరాల కోసం సోమవారం కరీంనగర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108కి ఫోన్ చేశారు.108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్‌రెడ్డి, పైలెట్ కాజా ఖలీల్ ఉల్లా సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్‌లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష





**చట్టం / పరకాల :** త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి పెండల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ. మండల అధ్యక్షుడు చిలువేరు ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షులు కొమ్ముల చిరంజీవి, చిలువేరు నరేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి హనుమకొండ విజయ్ కుమార్ మాదిగ, కామరెడ్డిపల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల రాజశేఖర్ మాదిగ, నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుముల కృష్ణ మాదిగ, పోచారం గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మడి సురేంద్ర మాదిగ, మల్లక్కపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మంగళపల్లి రాజు మాదిగ, వెంకటాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు భాను మాదిగ, మాదిగ యువసేన మండల కన్వీనర్ పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే




**చట్టం: శంకరపట్నం :** ఆల్ ఫ్రెడ్ నోబెల్స్ ఇంగ్లీష్ మీడియం కేశవపట్నం కరెస్పాండెంట్ గుర్రం వాణి గుర్రం వెంకటేశం గౌడ్,ల ప్రథమ పుత్రుడు అఖిల్ గౌడ్ శ్రీనిక గౌడ్, ల వివాహం సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలోని మొలంగూర్ శివారులోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో పెళ్లి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, హుజురాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మొలంగూరి సదానందం, కీసర సంపత్, ఎండి షారుఖ్, దుర్గపు తిరుపతి, వెంకటరమణారెడ్డి, బొంగోని తిరుపతి, ఎండి ఇస్మాముద్దీన్, శ్రీనివాస్, జంగిలి సంపత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన యువ శిక్షణ రైతులు



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండలంలోని బినోల గ్రామంలో పతక సంచాలకులు, ఆత్మ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ యువ రైతుల నైపుణ్య శిక్షణ ( ఎస్ టి ఆర్ వై) కార్యక్రమంలో భాగంగా సాయినాథ్ వ్యవసాయ క్షేత్రాన్ని సోమవారం పరిశీలించారు. అనంతరం డ్రోన్ ద్వారా రసాయనాలు వాడిన వరి పంట క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పథకా సంచాలకులు జీకే ప్రవీణ్ మాట్లాడుతూ యువరైతులందరూ ఆధునిక వ్యవసాయానికి సంబంధించిన శిక్షణ పొందిన తర్వాత వ్యవసాయంలో డ్రోన్ వాడుతూ స్వయం ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డిస్ట్రిక్ మేనేజర్ జి.సాయి శివరామకృష్ణ నవీపేట్ మండల వ్యవసాయ అధికారి ఎస్.నవీన్, డి.భరత్ కుమార్ మరియు శిక్షణ యువ రైతులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభాస్థలి పరిశీలన



**చట్టం /పరకాల :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభా స్థలం పరిశీలనకు హనుమ కొండకు విచ్చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వాగతం పలికారు.

# మహాకుంభ్‌లో గంగాజలం.. స్నానానికి యోగ్యమైందే

▶ **పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడి**



**చట్టం న్యూఢిల్లీ:** ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద మహాకుంభ వేళ గంగా నది నీరు(Ganga Water) స్నానానికి యోగ్యంగా ఉన్నట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇచ్చిన నివేదికను కేంద్ర ప్రభుత్వం ఇవాళ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. 2023 నుంచి 2025 వరకు గంగా నది నీటి శుభ్రత కోసం రూ.7421 కోట్లు కేటాయించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఆనంద్ భదౌరియా, కాంగ్రెస్ ఎంపీ కే సుధాకర్ వేసిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపిందర్ యాదవ్ సమాధానం ఇచ్చారు. సీపీసీబీ రిపోర్టు ప్రకారం.. పీహెచ్ వాల్యూ, డిజాల్వ్డ్ ఆక్సిజన్, బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్, ఫీకల్ కోలిఫామ్ పరిమితులకు తగినట్లుగానే ఉన్నట్లు తెలిపారు. అన్ని విలువల అమృత స్నానం చేసేందుకు అనుకూలంగా ఉన్నట్లు చెప్పారు. డీవో, బీఓడీ, ఎఫ్‌సీ ద్వారా నీటి నాణ్యత తెలుస్తుందన్నారు.కేంద్ర కాలుష్య నివారణ బోర్డు ఫిబ్రవరి 3వ తేదీన ఇచ్చిన నివేదికలో ప్రయాగ్‌రాజ్‌లోని నీటి నాణ్యతపై సందేహాలు వ్యక్తం చేసింది. నీటిలో మల శాతం ఎక్కువగా ఉందని, దీని వల్ల మహాకుంభ్ నీరు స్నానానికి అనువైనట్లుగా లేదని జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌కు సీపీసీబీ చెప్పింది. అయితే ప్రయాగ్‌రాజ్ నీటి నాణ్యతపై మళ్లీ ఫిబ్రవరి 28వ తేదీన కొత్త రిపోర్టును సమర్పించారు. ఆ రిపోర్టు ప్రకారం త్రివేణి సంగమ నీరు స్నానానికి అనువుగా ఉన్నట్లు సీపీసీబీ పేర్కొన్నది. వేర్వేరు తేదీల్లో, వేర్వేరు ప్రాంతాల నుంచి సేకరించిన శ్యాంపిళ్ల ఆధారంగా డేటాను విశ్లేషించినట్లు తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌లోని శృంగవర్‌పుర్ ఘాట్ నుంచి దీనాఘాట్ వరకు వారానికి రెండు సార్లు శ్యాంపిళ్లను సేకరించారు. త్రివేణి సంగమ ప్రాంతం నుంచి కూడా నీటిని టెస్టింగ్ కోసం సేకరించారు. జనవరి 12వ తేదీ నుంచి మ్యానిటరింగ్ ప్రారంభమైంది. అమృత స్నానాలు జరిగిన రోజుల్లో నీటిని పరీక్షించారు. ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన 10 సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల డేటాను కూడా మానిటర్ చేశారు. మహాకుంభ్‌లో వేస్ట్‌వాటర్‌ను ట్రీట్ చేసేందుకు ఉత్తరప్రదేశ్ సర్కారు పది సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. ఇక 21 డ్రైనేజీల ప్రదేశాల వద్ద వాటర్ ట్రీట్మెంట్ చేసింది. దీని కోసం ఏడు జియో ట్యూబ్‌లను అమర్చింది. నీటి శుభ్రత కోసం అడ్వాన్స్ స్థాయి ఆక్సిడేషన్ టెక్నిక్‌లను వాడినట్లు అధికారులు చెప్పారు.

## శ్రీచైతన్యలో ఐటీ అధికారుల సోదాలు..




**చట్టం;** తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన విద్యా సంస్థ శ్రీచైతన్య విద్యా సంస్థల కార్యాలయాల్లో ఆదాయం పన్నుశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. విద్యా సంస్థలకు వస్తున్న ఆదాయం, ఆ ఆదాయంపై చెల్లిస్తున్న పన్నులు, విద్యా సంస్థల నిర్వహణకు వ్యయంపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం భారీగా పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఆదాయం పన్నుశాఖ పరిశీలనలో తేలింది. దీంతో హైదరాబాద్, విజయవాడ సహా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో గల శ్రీచైతన్య విద్యా సంస్థల కార్యాలయాల్లో సోమవారం ఉదయం నుంచి తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల శ్రీ చైతన్య విద్యా సంస్థల కార్పొరేట్ కార్యాలయం సహా అన్ని కళాశాలల్లోనూ తనిఖీలు కొనసాగుతున్నాయి.

## బ్రాండెడ్ కంపెనీల స్టిక్కర్లు అతికించి కల్తీ ఆయిల్ విక్రయం.. మలక్‌పేటలో బట్టబయలైన ఘరానా మోసం



**చట్టం, మలక్ పేట:** ఎక్కువ లాభాలు ఆర్జించాలన్న ఆశతో ఓ వ్యాపారి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడాడు. బ్రాండెడ్ ఆయిల్ కంపెనీల లేబుళ్లు (స్టిక్కర్లు) అతికించి కల్తీ నూనె విక్రయిస్తున్నాడు. సోమవారం నాడు సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని మలక్‌పేట గంజ్‌లోని శ్రీ గణేశ్ బాలాజీ లక్ష్మాతర్ ఆయిల్ దుకాణంలో కొంతకాలంగా బ్రాండెడ్ ఆయిల్ కంపెనీ లేబుళ్లు (స్టిక్కర్లు) అతికించి కల్తీ నూనెను విక్రయిస్తున్నారు. దీనిపై విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్‌ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం నాడు దుకాణంలో తనిఖీ చేశారు. ఆ సమయంలో పలువురు మహిళలు బాటిళ్లలో కల్తీ ఆయిల్‌ను నింపుతూ బ్రాండెడ్ కంపెనీల లేబుళ్లను అతికిస్తూ కనిపించారు. కల్తీ ఆయిల్‌తో పాటు బాటిళ్లు, ప్యాకెట్లు, ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ రిఫైన్డ్ ఆయిల్, ఫ్రెష్ హార్ట్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ పేరుతో ఉన్న లేబుళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని చాదర్‌ఘాట్ పోలీసులకు అప్పగించారు.

## మ్యూల్‌ఖాతాలతో కొత్త పన్నాగం..



**చట్టం సిటీబ్యూరో:** ఇటీవల ట్రేడింగ్ పేరుతో హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.87.50 లక్షలు కొట్టేసిన ఘటన జరిగింది. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేసి గుజరాత్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు పలువురు పేర్లతో నకిలీ బ్యాంక్ ఖాతాలు తెరిచారు. వీటి ద్వారానే విదేశాల్లో ఉన్న సూత్రధారులు బాధితుల నుంచి నగదు వసూలు చేసినట్లు గుర్తించారు. ఈ ఖాతాల ద్వారా రూ.8 కోట్ల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు.హైదరాబాద్ కు చెందిన ఓ రిటైర్డ్ ఎంప్లాయ్‌కు ఫేస్‌బుక్ ద్వారా ఫైనాన్షియల్ ట్రేడింగ్‌కు సంబంధించి ఒక రిక్వెస్ట్ వచ్చింది. మొదట 40 వేలు డిపాజిట్ చేస్తే లాభాలు రావడంతో 10 లక్షల రూపాయలు నేరగాళ్లు చెప్పిన వివిధ బ్యాంక్ ఖాతాలలో జమచేశాడు. ఆ తర్వాత నేరగాళ్లు రెస్పాండ్ కాకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఖాతాలకు సంబంధించి పోలీసులు దర్యాప్తు చేసినప్పుడు అవి నకిలీ పేర్లతో ఖాతాలు ఉన్నట్లు గుర్తించారు.వివిధ రకాల పేర్లతో అధిక లాభాలు ఇస్తామంటూ నేరగాళ్లు ఇలాంటి సైబర్ నేరాలకు పాల్పడుతూనే ఉన్నారు. అయితే ఈ నేరాలతో దోచుకున్న సొమ్ము ను ట్రాన్స్‌ఫర్ చేయడానికి సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలే కీలకంగా మారాయి. ఒకవైపు బాధితులు తమ డబ్బులను జమ చేసిన ఖాతాలు నకిలీ పేర్లతో ఉంటే మరోవైపు నేరగాళ్లు తాము చేసే నేరాలలో కాజేసిన సొమ్మును పలు బ్యాంక్ అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేసి, అవకాశం ఉన్నచోట విత్ డ్రా చేసుకుంటున్నారు. కొంతమంది బ్యాంక్ సిబ్బంది సైబర్ నేరగాళ్లు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి నిబంధనలను నీళ్లకొదిలి నకిలీ పత్రాలతో బ్యాంక్ ఖాతాలు తెరిచేందుకు సహకరిస్తున్నారు. దీంతో ఆ అకౌంట్స్‌కు బాధితులు ట్రాన్స్‌ఫర్ చేసిన సొమ్ము రికవరీ చేయడం పోలీసులకు కష్టమవుతోంది.

**మ్యూల్ ఖాతాలతో కొత్త పన్నాగం..!**

తమ పని పూర్తి చేసుకోవడానికి సైబర్ నేరగాళ్లు మ్యూల్ ఖాతాలతో కొత్త పన్నాగం వేసి డబ్బులు సులువుగా కొట్టేస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో రెండు రకాల అకౌంట్స్ ఉండగా ఒకటి సేవింగ్స్, మరొకటి కరెంట్. ఈ కరెంట్ ఖాతాలపైనే నేరగాళ్లు దృష్టిపెడుతున్నారు. బ్యాంకులు పర్సనల్ వెరిఫికేషన్ లేకుండా కరెంట్ ఖాతాను తెరుస్తుండడంతో సైబర్ నేరగాళ్లకు అనుకూలమవుతోంది. మరోవైపు కేవైసీ పూర్తయిన బ్యాంకు ఖాతాలు సైబర్ నేరగాళ్లకు ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. అలాంటి ఖాతాలను గూగుల్‌పే, ఫోన్‌పే వంటి యాప్‌ల ద్వారా వెంటనే వాడుకునే అవకాశం ఉండడంతో సైబర్ నేరగాళ్లకు ఇవి వరంగా మారుతున్నాయి. ఇందులో ఎక్కువగా కొటక్ మహీంద్ర, యాక్సిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులున్నాయి. నేరగాళ్లు ఈ ఐదు బ్యాంకుల ద్వారా 62శాతం లావాదేవీలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

**డేటా ప్రొటెక్షన్ యాక్ట్ ఏమైంది..!**

బ్యాంక్ ఖాతాలు తెరవడానికి అవసరమైన పర్సనల్ డేటా సైబర్ నేరగాళ్లకు చిక్కుతోంది. ప్రజలకు చెందిన ఫోన్‌నెంబర్లు, సిమ్‌కార్డులు, బ్యాంక్ ఖాతాలు నేరగాళ్ల చేతికి పోవడంతో నేరాల సంఖ్య పెరుగుతోంది. ఒడిశా, వెస్ట్‌బెంగాల్, ఈశాన్యరాష్ట్రాల నుంచి సిమ్ కార్డులు కొనుగోలు చేసి వాటి ద్వారా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. ఇందుకోసం సిబ్బందికి సైబర్ క్రైమ్‌లో శిక్షణ ఇవ్వాలని బ్యాంకులకు సూచిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## పాతాళంలోకి జలం... నీళ్లు లేక పశువులకు మేతగా వరి పంట



**చట్టం, షాబాద్, :** భూగర్భజలాలు అడుగంటడంతో బోరుబావుల్లో నీరు ఇంకిపోతుంది. దీంతో చేతికందే దశలో ఉన్న వరిపంటను కాపాడుకునేందుకు అన్నదాతలు నానా తంటాలు పడుతున్నారు. అప్పులు చేసి కొత్తగా బోర్లు వేస్తున్నా, వ్యవసాయ బోరు బావుల్లో పూడికతీత పనులు చేస్తున్న లాభం లేకుండా పోతుంది. కొద్ది రోజుల్లోనే చేతికొస్తుందనుకున్న దశలో నీళ్లు సరిపోక పంటలు ఎండిపోతున్నాయి. కంటికి రెప్పలా కాపాడుకున్న వరి పైరు కళ్ల ముందే ఎండిపోతున్న అన్నదాతలు ఏమి చేయలేకపోతున్నారు. ఇందుకు సాక్ష్యం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో చేతికొచ్చిన వరిపంట ఎండిపోతున్న దృశ్యాలే. ఎండిన పంటను చూసి రైతులు ఆవేదన చెందుతున్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని, ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇది ఒక్క షాబాద్ మండలంలోనే కాదు రంగారెడ్డిజిల్లా వ్యాప్తంగా అంతటా పరిస్థితి ఇదే మాదిరిగా ఉంది.

**ఎండుతున్న పంటలతో రైతుల కష్టాలు**

యాసంగి సీజన్‌లో బోరుబావుల కింద సాగుచేసిన పంటలు నీళ్లు పారకపోవడంతో ఎండిపోతున్నాయి. ప్రధానంగా రైతులు వరిపంటను అత్యధికంగా సాగు చేస్తున్నారు. గత ఐదేళ్లుగా వానకాలం, ఎండకాలం వరిపంటను సాగు చేసుకుంటూ వస్తున్నారు. అప్పట్లో వర్షాలు సకాలంలో కురియడంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువులను మరమ్మతులు చేయడంతో భారీ వర్షాలకు చెరువులు నిండి అలుగులు పారి బోరుబావుల్లో నీటిమట్టం గణనీయంగా పెరిగింది. దీనికి తోడు కేసీఆర్ అందించిన 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, అదునుకు పెట్టుబడి సాయం అందడంతో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండేది. కానీ అందుకు విరుద్ధంగా గతేడాది వర్షాలు సరిగ్గా కురియకపోవడంతో పాటు భూగర్భజలాలు అడుగంటిపోయాయి. దీనికి తోడు ప్రస్తుతం విద్యుత్ కోతలు విధిస్తుండటంతో ఉన్న కొద్దిపాటి పంట కూడా నీళ్లు పారకపోవడంతో ఎండుముఖం పడుతుంది. ఆరుగాలం కష్టపడి సాగు చేసుకున్న వరిపంట కళ్ల ముందే ఎండిపోతుంటే రైతు కంట కన్నీరు వస్తుంది. ఇన్ని రోజుల నుండి రాని కరువు ఇప్పుడే రావాలా అని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పశువుల మేతగా వరిపంట**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో వరిపంట పశువుల మేతగా మారింది. బోరుబావుల్లో నీరు తగ్గడంతో వేసిన వరిపంట ఎండిపోతుంది. దీంతో రైతులు ఏం చేయాలో అర్థం కానీ పరిస్థితుల్లో ఉన్నారు. కుమ్మరిగూడ గ్రామానికి చెందిన పి. శేఖర్ అనే రైతు ఎకరం పొలంలో వరిపంట సాగు చేశారు. దానికోసం రూ.30వేల వరకు ఖర్చు చేశాడు. ఫిబ్రవరి వరకు పంటకు నీరు బాగానే అందింది. ఇంకో నెల రోజులైతే పంట చేతికొచ్చేది. కానీ నీరు అందకపోవడంతో పంట మొత్తం ఎండిపోయింది. దీంతో రైతు ఆవేదన చెందుతున్నాడు. అదే గ్రామానికి చెందిన మరో యువరైతు పి. కృష్ణయ్య తన ఎకరంన్నర పొలంలో వరితో పాటు పశుగ్రాసం సాగు చేశాడు. బోరులో నీరు పూర్తిగా అడుగంటడంతో పంట పూర్తిగా ఎండిపోయింది. పంటకోసం ఇతడు కూడా రూ.25వేల వరకు ఖర్చు చేశాడు. చేతికొచ్చిన పంట ఎండిపోతుండడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు పాడిఆవులను పంటను మేపుతూ, ఆవులకు మేతగా కోసి వేస్తున్నారు. ఈ గ్రామ రైతులే కాదు...ఇంకా చాలామంది రైతుల పంటలు ఎండిపోతుండడంతో ఆందోళన చెందుతున్నారు.

**రోజురోజుకు అడుగంటుతున్న భూగర్భజలాలు**

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో రోజురోజుకు భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. బోరుబావుల కింద వేసిన పంటలన్ని ఎండిపోతున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి కరువులేకుండా పుష్కలంగా నీరు, కరెంట్ ఉండడంతో సంతోషంగా పంటలు పండించుకునే వాళ్లమని, మళ్లీ పదేళ్ల తర్వాత రైతులు కరువుతో అల్లాడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నదాతలు వాపోతున్నారు. సాగునీటి కోసం రైతులు కొత్తగా బోర్లు వేస్తున్న ఫలితం లేకుండా పోతుంది. ఒక్కో రైతు రూ.1లక్ష నుంచి రూ.2లక్షల వరకు ఖర్చు చేసి 600 నుండి 800 అడుగుల లోతు వరకు బోర్లు వేస్తున్న చుక్కా నీరు రావడం లేదు. దీంతో చేసిన అప్పులు ఏలా తీర్చాలో అని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎండిపోయిన పంటలను పరిశీలించి, రైతులకు పరిహారం ప్రకటించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## బీఆర్ఎస్ పంటలకు ప్రాణం పోస్తే.. కాంగ్రెస్ ఎండబెడుతున్నది : జాన్ వెస్లీ



**చట్టం జనగాను చౌరస్తా:** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్షంతో వరి పంటలు ఎండుతున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ(John Wesley )అన్నారు. సోమవారం జనగామ జిల్లాలోని చిన్న రాంచర్ల, గానుగు పహాడ్, వడ్లకొండ గ్రామాల్లో సాగు నీరు అందక ఎండిపోయిన పంట పొలాలను జాన్ వెస్లీ స్వయంగా పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలోవిలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వానికి, అధికారులకు ముందు చూపు లేకపోవడం వల్ల దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా జిల్లాలోని 8 రిజర్వాయర్లు ,769 చెరువులు, కుంటలకు అవసరమైన సాగునీటిని నింపలేకపోయారని విమర్శించాడు.


**పంటలకు ప్రాణం పోసిన బీఆర్ఎస్..**

ఈ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో రైతులకు అవసరమైన సాగునీటిని ప్రతి సంవత్సరం దేవాదుల ద్వారా రైతులకు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో లక్షా 60 వేల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేసినట్లు తెలిపారు. ఒక్కో ఎకరానికి సుమారు రూ.30 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం సకాలంలో సాగునీరు వదలక పోవడంతో జిల్లాలో 40 మంది 45 శాతం మేరకు వరి పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటిపోయి 8 మీటర్ల లోతులోకి వెళ్లిపోయినట్లు తెలిపారు.

**చిత్తశుద్ధి ఉంటే నీళ్లివ్వాలి..**

మరో వారం రోజుల్లోపు దేవాదుల ద్వారా జిల్లాలోని రిజర్వాయర్లకు, చెరువులు, కుంటలకు ప్రభుత్వం సాగు నీరు విడుదల చేయకుంటే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వానికి నిజంగా రైతులపట్ల చిత్తశుద్ధి ఉంటే వారం రోజుల్లోపు ఎండుతున్న పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎండిపోయిన పంట పొలాల రైతులకు ప్రతి ఎకరానికి ప్రభుత్వం తరపున రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని కోరారు.లేదంటే రైతుల పక్షాన సీపీఎం అధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎండుతున్న పంట పొలాలపై రైతులతో కలిసి ఈ నెల 13వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి పాత దేవస్థానం పారుపల్లి వీధి సిద్దిపేట



**చట్టం సిద్ధిపేట ప్రతినిధి :** శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆలయ 55 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగముగా మూడవ రోజు ఏకాదశి పర్వదినాన, ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారంభం అయ్యి లక్ష్మీ హవనం తదుపరి శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణము అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నిత్య హవనం తో పాటు సాముహిక కుంకుమ పూజలు నిర్వహించారు. సోమవారం రోజున ఆలయానికి స్వామి వారి దర్శనం చేసుకోవడానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మెదక్ మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంతరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పూజల హరికృష్ణ, గంప మహేందర్, గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి ఎన్ఆర్ఐ, పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరు అయ్యారు. కార్యక్రమాల్లో సమితి సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అన్నప్రసాదం స్వీకరించారు అని ఆలయ మరియు సేవా సమితి కమిటీ వారు తెలియజేశారు... నేడు మంగళవారము రోజున ఉదయం సుదర్శన నారసింహ హవనం మహా పూర్ణాహుతి కలశ ప్రోక్షన మరియు లక్ష పుష్పార్చన పూజలు నిర్వహిస్తున్నారు అని అదేవిధముగా సాయంత్రం శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామి వార్ల రథోత్సవం ఉంటుంది అని ఇట్టి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానం తెలియజేశారు..

## బుద్ధ విగ్రహ ప్రతిష్టపన గోడ పత్రాలు విడుదల




**చట్టం, బోథ్ :** మార్చ్ 16 నాడు బుద్ధుని విగ్రహ ప్రతిష్ఠాపన ఇచ్చోడ మండలంలో బుద్ధ విహార్లు ప్రతిష్టించడం జరుగుతుంది కాబట్టి సంఘ సభ్యులు నేడు సొనాలకు వచ్చి సోనాల బౌద్ధ సంఘ సభ్యులకు (పోస్టర్) గోడ ప్రతులు విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పాటిల్ భీమ్రావు ప్రధాన కార్యదర్శి మునేశ్వర సోమన్న కోశాధికారి పాముల సంతోష్ ముఖ్య సలహాదారులు మల్లయ్య బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా మండల అధ్యక్షులు అమృత్ పాటిల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భగత్ ప్రవీణ్ కుమార్ వీరితోపాటు పెద్దలు పార్టీలు దత్తయ్య కృష్ణ పెళ్లి రాజేషుడు పాల్గొన్నారు.

## అఖిలభారత తెలంగాణ పద్మశాలి మహాసభ



**చట్టం న్యూస్ కోరుట్ల:** కరీంనగర్ జిల్లా కేంద్రం హైదరాబాద్ జరిగిన అఖిల భారత తెలంగాణ పద్మశాలి 17 వ మహాసభ లో వినూతనంగా ప్రచారము చేసిన చిలుక నర్సప్ప గురుస్వామి శ్రీ భక్త మార్కండేయ స్వామి చరిత్ర మార్కండేయ స్వామి దీక్ష గురించి వివరించి తెలిపారు. దూర ప్రాంతాల నుండి ఈ మహాసభకు విచ్చేసిన పద్మశాలి కుల బాంధవులు గుజరాత్, కర్ణాటక, పుదుచ్చేరి, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, తమిళనాడు వివిధ రాష్ట్ర ప్రజలు భక్తితో వివరాలు అడిగి తెలుసుకున్నారు, చిలుక నర్సప్ప పద్మశాలి మాట్లాడుతూ పద్మశాలి ఏ రాష్ట్రలలో ఉన్న పద్మశాలిలు అందరు ఒక్కటే అని తెలిపినారు, రాబోయే రోజులలో శ్రీ మార్కండేయ స్వామి రథ యాత్ర నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలోని రాజారాజేశ్వర స్వామి దేవాలయం లో ఈరోజు శివపర్వాతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ గౌడ్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఎలాల వెంకట్ రెడ్డి, డబ్బా రాజేష్, స్థానిక మాజీ ఎంపిటిసి సభ్యులు కృష్ణారెడ్డి, పడాల లచ్చన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, దాసరి రాజేష్, బండి తిరుపతి, కొమురయ్య, దేవాలయ కార్యవర్గ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణయ్‌ను చంపిన వారికి సరైన శిక్ష పడింది : ప్రణయ్ తండ్రి బాలస్వామి



**చట్టం మిర్యాలగూడ :** తన కుమారుడు ప్రణయ్‌ను అతి దారుణంగా చంపిన నిందితులకు కోర్టు సరైన శిక్ష విధించిందని మృతుడి తండ్రి పెరుమాళ్ల బాలస్వామి అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడలో 2018 సెప్టెంబర్ 18న తన కుమారుడు ప్రణయ్‌ను అమృత తండ్రి మారుతీరావు సుపారి ఇచ్చి హత్య చేయించినట్లు తెలిపారు. ప్రణయ్ హత్య తర్వాత తాము చాలా కోల్పోయామని జస్టిస్ ఫర్ ప్రణయ్ పేరుతో పోరాటం చేసినట్లు చెప్పారు.అయినప్పటికీ ప్రణయ్ హత్య తర్వాత కూడా చాలా పరువు హత్యలు జరిగాయని, వారందరికి కోర్టు ఇచ్చిన తీర్పుతో కనువిప్పు కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కేసులో నిందితులుగా ఉండి శిక్ష పడిన వారి కుటుంబాలు కూడా బాధపడుతుంటాయని, ఇలాంటి హత్యలకు పాల్పడడం విచారకరమని, కోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో పరువు హత్యలు ఆగిపోవాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు ప్రణయ్ సమాధి వద్దకు వెళ్లిన కుటుంబ సభ్యులు సమాధిపై పూలువేసి నివాళులర్పించి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.

## ఏడాదిగా ఒక్క రూపాయి కూడా రైతు భరోసా రాలేదు.. వికారాబాద్ జిల్లా రైతు ఆవేదన



**చట్టం పరిగి :** ఏడాది కాలంగా తనకు రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా రాలేదని వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్‌కు చెందిన మొరంగపల్లి జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి పేరు మీద నుంచి వ్యవసాయ భూమి తన పేరుపైకి మార్చుకుని ఏడాది అయిపోయిందని.. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ తనకు రైతు భరోసా ఇవ్వడం లేదని తెలిపారు. పంటలు పండిస్తున్న భూమికే రైతు భరోసా ఇవ్వకుంటే ఎవర్ని అడగాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తనకు పెట్టుబడి సాయం అందించాలని కోరారు. ఏడాది నుంచి ఒక్క రూపాయి రైతుభరోసా సహాయం రాలేదు. మా నాయన హన్మయ్య పేరిట గల భూమిలో మా అమ్మ మల్లమ్మ పేరిట ఒక ఎకరం, నా పేరిట 2.37 ఎకరాల భూమి చేసుకొని ఏడాది అవుతుంది. అప్పటి నుంచి రైతు భరోసా కోసం రెండుసార్లు దరఖాస్తు చేసుకున్నా ఇప్పటివరకు ఒక్క రూపాయి పెట్టుబడి సహాయం రాలేదు. నేను పంటలు సాగు చేసుకుంటున్నా రైతు భరోసా రావడం లేదు. ప్రస్తుతం మొక్కజొన్న, కొత్తిమీర, కుసుమ పంటలు ఉన్నాయి. ఇటీవలె పత్తి తీయడం జరిగింది. పంటలు వేసే రైతుగా నాకే ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వడం లేదు. దరఖాస్తు చేసుకున్న తర్వాత పలుమార్లు వ్యవసాయాధికారులను కలిసి రైతు భరోసా రాలేదని చెప్పగా వస్తుందేమో అనే సమాధానం తప్ప డబ్బులు రావడం లేదు. గత రెండు రోజుల క్రితం సైతం వ్యవసాయాధికారిని కలిసి రైతుభరోసా రాలేదని చెప్పాను. ప్రభుత్వం రైతు భరోసా కింద రైతులందరికీ పెట్టుబడి సహాయం ఇస్తున్నట్లు చెబుతున్నది. నాకు రైతు భరోసా రావడం లేదు. మా నాయన పేరిట భూమి ఉన్న సమయంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రైతుబంధు సమయానికి బ్యాంకు ఖాతాలో జమయ్యేది. అప్పట్లో పంటల సాగు కోసం విత్తనాల కొనుగోలు, కూలీల ఖర్చులకు రైతుబంధు డబ్బులు ఎంతో ఉపయోగపడేవి. మా నాయన పేరిట గల భూమిని నా పేరిటకు మార్పు చేసుకున్న తర్వాత రైతు భరోసా రావడం లేదు. ఇదేమి వైచిత్రమో అర్థం కావడం లేదు. పంటలు వేయాలంటే మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో అప్పుల కోసం చేతులు చాచకుండా రైతుబంధు డబ్బులతో పంటలు సాగు ప్రారంభించేవాళ్లం. వ్యవసాయం చేస్తూ పంటలు పండిస్తున్న భూములకే రైతు భరోసా రాకుంటే ఎవరిని అడగాలి. వ్యవసాయాధికారులు కేవలం వస్తుందని చెప్పడం తప్ప ఆచరణలో డబ్బులు రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం నాకు రైతుభరోసా కింద పెట్టుబడి సహాయం అందించాలి.'

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**చట్టం, ముథోల్ :** నిర్మల్ జిల్లా ముథోల్ మండల కేంద్రమైన మహాలక్ష్మి గల్లీ కి చెందిన మున్నూరు కాపు తాలూకా అధ్యక్షుడు రోళ్ల రమేష్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట ముథోల్ మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, శంకర్ చంద్రే, యూత్ అధ్యక్షుడు దొడ్డు ప్రసాద్, నాయకులు, ముత్యం రెడ్డి, రాంచదర్ రెడ్డి, కిషన్ పతంగే, ప్రేమ్ నాథ్ రెడ్డి, అజీజ్, దిగంబర్, లక్ష్మన్, చంద్రకాంత్ నగేష్ తదితరులున్నారు.

## భర్మస్వామి దేవాలయం చైర్మన్ గా పిల్లి శివకుమార్



**చట్టం న్యూస్,శివ్వంపేట:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామం శివారులోని భర్మస్వామి ఆలయ కమిటీ ఎన్నికలు గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు. ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా పిల్లి శివకుమార్, వైస్ చైర్మన్ మంగళపర్తి స్వామి, కోశాధికారిగా తలారి అశోక్, డైరెక్టర్లుగా బెస్త కిష్టయ్య బోను పుల్లయ్య సంద్ర లక్ష్మయ్య, ఈరన్ బచ్చయ్య, గుర్రాల శంకర్, చింత మధు, కమ్మరి సురేష్, బొమ్మిరాల దశరథ, బుర్ర అనిల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన ఆలయ కమిటీ గ్రామంలోని అన్ని ఆలయాలలో జరిగే ఉత్సవాలకు కూడ ప్రాతినిధ్యం వహిస్తుంది. కమిటీ పదవీ కాలం రెండు సంవత్సరాలు పాటు ఉంటుందని, ఉగాది పర్వదినం రోజున జరిగే భర్మస్వామి జాతర ఉత్సవాలను నూతన కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో నిర్వహించేందుకు గ్రామస్తులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ పిల్లి శివకుమార్ గౌడ్, మాట్లాడుతూ భర్మస్వామి ఆశీస్సులతో గ్రామస్తుల సహకారంతో ఆలయాల అభివృద్ధితో పాటు జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు, పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దపులి రవి, మాజీ ఉపసర్పంచులు దామోదర్ రెడ్డి, చింత స్వామి, నర్సమ్మ దుర్గయ్య, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు రాఘవరెడ్డి, సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్, శ్రీధర్ గౌడ్, విద్యాకమిటీ చైర్మన్లు పిల్లి మధు, జింక వెంకటేష్, గౌడసంఘం మాజీ అధ్యక్షులు బుర్ర పెద్దపోచగౌడ్, బబ్బురి వెంకటేష్ యాదవ్, పిల్లి కృష్ణ, ఏసాములు, మురళీగౌడ్, గణేష్, సుదర్శన్, శంకర్, మధు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన ఈ రోజు విద్యార్థులకు చాలా విశిష్టమైన రోజు అన్నారు. ఉపాధ్యాయులుగా చేసిన విద్యార్థులు మాట్లాడుతూ పాఠాలు చెబుతూ పిల్లలను క్రమశిక్షణలో ఉంచడం ఎంత కష్టంతో కూడుకున్న పనోఇప్పుడు అర్థమైంది అన్నారు. అందరూ గౌరవిస్తుంటే ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, శివనంద, లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**చట్టం న్యూస్ లింగంపేట్ :** మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ మాట్లాడుతూ మహిళలు శక్తి స్వరూపులు అని కీర్తిస్తూ, ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు వెలుస్తారు అని అన్నారు. సహనానికి మరో రూపం స్త్రీ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలో విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు ఉపాధ్యాయినులు పద్మ, శివనంద, లావణ్య,మధ్యాహ్న భోజన నిర్వాహకులు తాహెరా బేగంలను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత



**చట్టం, ముథోల్ :** పేదింటి అడబిడ్డల కుటుంబాలకు అండగా.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ ఉందని ముదురు నియోజకవర్గ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ తెలిపారు అనంతరం నర్సాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు వరంగా ప్రతిష్టాత్మక పథకం షాది ముబారక్ కళ్యను లక్ష్మి బాగుందని అంతేకాకుండా తమ మండలాల్లో నెలకొన్న సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చి దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెల్పారు నర్సాపూర్ G మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండల ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ 14 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ బీజేఎల్పీ నేత నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆయా గ్రామాలకి చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్, మండల అధ్యక్షులు ఆయా గ్రామాల తాజా మాజీ, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు, మండల ఆయా సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## సీడీని ఆవిష్కరించిన వినయ్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధి గాంచిన నవనాథ సిద్దుల గుట్ట దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండవీటి శ్యామ్, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించినటువంటి నిన్నే నమ్ముకున్న పరమశివుడా, అనే సిడిని ఆవిష్కరించిన ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న కొండవీటి శ్యామ్ కి అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఆరు గ్యారెంటీలను ఒక మంచి చిత్రీకరణ చేసి దాన్ని కూడా ఆవిష్కరించాలన్నారు. ఈ మధ్య తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గల్ఫ్ బాధితుల కోసం గల్ఫ్ లో మరణించిన వారి కోసం ఐదు లక్షల ఎక్స్‌గ్రెసియా ప్రకటించడమే కాకుండా బాదిత కుటుంబాలకు 500000 రూపాయలు వారి అకౌంట్లో వేయడం జరిగిందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను విడియో రూపంలో చిత్రీకరించి మంచి విషయాలను ప్రజలకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విట్టం జీవన్, ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రాం రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు చరణ్ రెడ్డి, జిమ్మీ రవి, సుమన్, కొడిగెల మల్లయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- **ఈ నెలాఖరు వరకే 25 శాతం రాయితీతో గడువు**
- **హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద**



**చట్టం /హనుమకొండ :** ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాన్ని లేఅవుట్ , నాన్ లేఅవుట్ యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో ఇరు జిల్లాల కలెక్టర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్న ఎల్ఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుదారులు క్రమబద్ధీకరించుకొనేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25 శాతం రాయితితో ఈ నెలాఖరు (మార్చి 31) వరకే ప్రభుత్వం గడువు కల్పించిందని అన్నారు. గడువు పొడగింపు ఉండదని, కల్పిస్తున్న రాయితీ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటి నాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రోరేట్ ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెల్లించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్. ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ చేసుకోవడంపై డెవలపర్లు, ప్లాట్ల యజమానులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్లు, కమిషనర్ నివృతి చేశారు. ఈ సమావేశంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్,జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి, సంబంధిత శాఖల అధికారులతో పాటు లేఅవుట్ , నాన్ లేఅవుట్ యజమానులు డెవలపర్లు, టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్రీయ కళా మంచ్ జిల్లా కన్వీనర్ గా సింగర్ పవన్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** రాష్ట్రీయ కళా మంచ్ వికారాబాద్ జిల్లా కన్వీనర్ గా శ్యామల పవన్ కుమార్ కు రాష్ట్ర కన్వీనర్ మల్లేష్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రీయ కళామంచ్ అనేది కళాకారులు మరియు కళాభిమానులు స్థాపించిన ఒక వేదిక, ఇది కళ యొక్క వివిధ రూపాల్లో చదువుకున్న మరియు/లేదా ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది సమకాలీన కళ మరియు సాంస్కృతిక అభ్యాసానికి సంబంధించిన సమస్యలపై ఆసక్తికరమైన చర్చతో పాటు, విభిన్న కళా మరియు సాంస్కృతిక రంగాలకు చెందిన కళాకారులు, క్యూరేటర్లు, రచయితలు మరియు నిపుణులు తమ పని గురించి మాట్లాడటానికి, వివిధ రకాల కళారూపాలను ప్రదర్శించడానికి రాష్ట్రీయ కళామంచ్ ఒక వేదికను అందిస్తుంది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కళాకారుడు తమ ప్రతిభను మెరుగుపరుచుకోగలరని, తద్వారా సమాజానికి మరియు సామాజిక మార్పు కోసం తమ కళను అందించగలరని. ఏ కళాకారుడి విజయానికైనా రాష్ట్రీయ కళామంచ్ ఇప్పుడు సూత్రాన్ని అంటే అభిరుచి + ఉద్దేశ్యం + వేదికను నమ్ముతుంది. తన కళ పట్ల మక్కువ మరియు వారు చేసే పనిపై నమ్మకం ఉద్దేశ్యం అంటే వారి కళకు అర్థం ఇవ్వడం లాంటిది రాష్ట్రీయ కళా మంచ్‌లో మేము ప్లాట్‌ఫామ్‌ను అందించే దిశగా బాధ్యత సక్రమంగా నిర్వహిస్తానని అలాగే నాపై నమ్మకం ఉంచి బాధ్యతలపగించిన రాష్ట్ర శాఖకు కృతజ్ఞతగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళామంచి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ నిరుద్యోగులతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటం

- **నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాటిచ్చి తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **ఎమ్మార్పీఎస్ - ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ గారి ఉద్యమ కార్యాచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తు మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జరుగు ఈ నిరసన దీక్షను నేడు వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టగా ఈ దీక్షను వికారాబాద్ దళిత సంఘం నాయకులు జగదీష్ ప్రారంభించారు ఈ దీక్షలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ,జిల్లా ఉప అధ్యక్షుడు జగన్ మాదిగ, మీనియర్ నాయకులు బంటారం మండల ఇన్చార్జి భారత్ మాదిగ, శ్రీశైలం మాదిగ బంటూరు మండలం అధ్యక్షులు, కొమ్ము శ్రీనివాస్ మాదిగ కులక్చర్ల మండల అధ్యక్షులు, రాజు మాదిగ దారూర్ మండలం ఇన్చార్జి తాండూర్ మండల అధ్యక్షుడు జగదీష్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వికారాబాద్ మండల ఇంచార్జి మధు మాదిగ మాదిగ, అనిల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ORS ప్యాకెట్లు అందించాలి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సిపిఎం బృందం మెమొరాండం ఇవ్వడం జరిగింది ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ జిల్లా లో ఉపాధి హామీ పథకం లో పనులు చేస్తున్న సిబ్బందికి పెండింగ్ డబ్బులు వెంటనే ఇవ్వాలి. ఎండలు ఏకువవుతునందున కూలీలకు ORS పాకెట్స్,టెంట్ మంచినీల్లు,మెడికల్ కిట్స్ సౌకర్యం ప్రభుత్వం వెంటనే కల్పించాలి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రెట్లు రోజుకు 600లు ఇవ్వాలి. ఏడాదికి 200పని దినాలు కల్పించాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు సిపిఎం పార్టీ గా డిమాండ్ చేస్తున్నాము. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న అందరికీ పనిముట్లు ఇవ్వాలని ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి ఇండ్లు నిర్మాణానికి 10లక్షల చొప్పున ప్రభుత్వం సహాయం చేయాలి. మహిళా కార్మికులకు, వికలాంగులకు ప్రతేక సౌకర్యాలు కల్పించాలినీ కోరుతున్నాము అనేక సమస్యలపై కలెక్టర్ అదనపు కలెక్టర్ కు మెమొరాండం ఇవ్వడం జరిగింది.సమస్యలు పరిష్కారం చెయ్యనిచో పోరాటాలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మయ్య, శ్రీనివాస్, అనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య సంరక్షన కోసం ప్రత్యేక వాహనం ప్రారంభం



**చట్టం, నిర్మల్ ప్రతినిధి:** జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బాలశక్తి కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో బాలశక్తి కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన స్మార్ట్ విజన్ కంటి హాస్పిటల్ డాక్టర్ జి హర్షవర్ధన్ రెడ్డి అందించిన వాహనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహోన్నతమైన బాలశక్తి కార్యక్రమానికి ఈ వాహనం, విద్యార్థుల సంక్షేమానికి, ఆరోగ్య సంరక్షణకు, విద్యా ప్రోత్సాహానికి మరింత తోడ్పాటుగా నిలుస్తుందనే నమ్మకం ఉందని అన్నారు. ఈ సేవా కార్యక్రమానికి తగిన విధంగా సహకారం అందించిన దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాన్ని సమర్థవంతంగా వినియోగించి, విద్యార్థులకు విద్యా, వైద్యం, ఆర్థిక అక్షరాస్యత వంటి మెరుగైన నైపుణ్యాలు, అవకాశాలు, శిక్షణలు, అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## బస్సు యాత్ర అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పివిఆర్



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో గల లక్ష్మీ నరసింహ స్వామి ఆశ్రమంలో అగ్గు స్వామి ఆధ్వర్యంలో జరిగే ధర్మపురి బస్సు యాత్ర, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

## మహిళలను సన్మానించిన ఎమ్మార్వో



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో మహిళలను గౌరవించాలని ఎమ్మార్వో జె వెంకట్రావు అన్నారు మహిళలను అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్వో కార్యాలయంలో శైలజ నాహాబ్ తాసిల్దార్ ను శాలువాతో సన్మానించి ఆఫీసులో పనిచేస్తున్న అనితను అటెండర్లు ఇద్దరు విజయలక్ష్మి అంజమ్మలను శాలువాలతో సన్మానించారు అనంతరం వెంకట్రావు మాట్లాడుతూ ప్రేమ త్యాగం సహనం కలిస్తే మహిళా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మోహన్, ఎంపీ ఎస్ఓ రాజు మోహన్, సర్వే బాలకృష్ణ, చరణ్, వంశీ, రాజు, గణేష్, పరశురాం, కంప్యూటర్ ఆపరేటర్ రాజేందర్, ధరణి ఆపరేటర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి : అదనపు కలెక్టర్ సుధీర్




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** సోమవారం కలెక్టరేటులోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్ లో విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలను ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి స్వానిధి పథకం అమలు, పురోగతిపై వివిధ శాఖల అధికారులు, పథకం అమలు కమిటీ సభ్యులతో అదనపు కలెక్టర్ సుధీర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి అధికారులు తోడ్పాటునందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి తదితర 18 రకాల చేతివృత్తుల వారు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. సి.ఎస్.సి కేంద్రాల ద్వారా విశ్వకర్మ చేతి వృత్తుల వారు దరఖాస్తులు చేసుకునే విధంగా అదేవిధంగా అధికంగా పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు రుణాల కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. చేతి వృత్తులపై ఆధారపడే కుటుంబాలకు వివిధ వృత్తుల్లో శిక్షణ పొందేందుకు ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిబిసిడిఓ కే ఉపేందర్, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, ఎస్సీ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి జాతరకు స్పెషల్ బస్సులు



**చట్టం ఆర్మూర్:** తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్మూర్ డిపో, ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి నరసింహ ధర్మపురి జాతరకు ఆర్మూర్ డిపో నుండి తేదీ 11 మార్చ్25 నుండి 15 మార్చ్25 వరకు డిపో నుండి ధర్మపురి జాతర కు ప్రతేక బస్ లు నడుపబడునని డిపో మేనేజర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి జాతరలో మహిళా ప్రయాణికులకు ఉచిత ప్రయాణం, మహాలక్ష్మి స్కీం వర్తించునన్నారు. పురుషులకు చార్జీలు పెద్దలకు 220 రూపాయలు, పిల్లలకు 120 రూపాయలు, కావున ఆర్మూర్ పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్లలో ప్రయాణించాలని, ఆర్టీసీ బస్లలో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభప్రదం అని డిపో మేనేజర్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చట్టం, లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం పుప్పూర్ గ్రామానికి చెందిన సిందే దేవరావ్ పటేల్ (బైంసా నివాసి)ఇటీవల పరమపదించడం జరిగింది. ఈ నేపథ్యంలో మోహన్ రావ్ ప్రజా ట్రస్ట్ ఛైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ సోమవారం బైంసా పట్టణంలోని నేరుగా నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని అందించి మీ వెంట ఎల్లప్పుడూ నేను ఉంటా అంటూ కుటుంబ సభ్యులకు బంధువులకు ఆప్యాయంగా మాట్లాడుతూ పలకరిస్తూ చిరునవ్వుతో ఉండాలని కోరుతూ వారిని మనోధయాన్ని అందించారు విరి వెంట గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM